ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కోరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 25 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 08 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


**కరువు ప్రాంతాలకు ఒక్క పంట నీరివ్వండి**

811 టీఎంసీల్లో 575 టీఎంసీలు కేటాయించాలి

కృష్ణా ట్రైబ్యునల్‌లో తెలంగాణ వాదన



# వారంలో విస్తరణ!

- -రాష్ట్ర మంత్రివర్గంలోకి నలుగురికి అవకాశం
- -రేసులో సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్, వివేక్, వాకిటి శ్రీహరి
- -పలువురి శాఖల్లోనూ భారీగా మార్పులు!
- -ఏఐసీసీ పెద్దలతో రేవంత్, భట్టి, మహేశ్, ఉత్తమ్ భేటీ
- -ఖర్గే, రాహుల్, వేణుగోపాల్‌తో 2 గంటల పాటు చర్చలు
- -క్యాబినెట్‌పై ఇదే చివరి భేటీ అంటున్న మహేశ్ కుమార్
- -లంబాడాల నుంచి ఒకరికి డిప్యూటీ స్పీకర్ అవకాశం?



**న్యూఢిల్లీ, మార్చి 24 (అక్షరం న్యూస్):**
తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ కూర్పు పూర్తయే అవకాశముందని కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. సాయంత్రం 6.30 గంటలకు మహేశ్ కుమార్ గౌడ్ ఏఐసీసీ కార్యాలయానికి వెళ్లగా, 7 గంటల సమయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఒకేసారి అక్కడికి చేరుకున్నారు. ఉత్తమ్ ఆలస్యంగా వెళ్లి, అందరి కంటే ముందే బయటికి వచ్చేశారు. రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణ కొలిక్కి వచ్చినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల తర్వాత జరిగేది మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గంలో నలుగురికి అవకాశం కల్పించడంతో పాటు పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు జరిగే చాన్స్ ఉన్నట్టు అభిప్రాయపడుతున్నాయి.

ఆ నలుగురేనా?

ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన కొంతమంది కీలక నేతలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే అంశంపై సమావేశంలో కీలకంగా చర్చించినట్టు తెలిసింది. ఉమ్మడి నల్లగొండ

# 2లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం

అవన్నీ త్వరలోనే వాస్తవరూపం దాలుస్తాయి..
యువతకు 91 వేల ఉద్యోగాలు లభిస్తాయి
బీఆర్ఎస్ హయాంలో పడిపోయిన ఐటీ ఎగుమతులు..
మేం వచ్చాక పెరిగాయి
మూసీ సుందరీకరణ కాదు.. పునరుజ్జీవం
శాసనసభలో మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, మార్చి 24, (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పారిశ్రామిక, ఐటీ రంగంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని ఆ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. అవన్నీ వాస్తవరూపం దాల్చనున్నాయని, ఫలితంగా దాదాపు 91 వేల ఉద్యోగాలు కల్పించనున్నామని చెప్పారు. టీజీ-ఐపాస్ గణాంకాల ప్రకారం ఇప్పటికే కొత్తగా 2,332 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చామన్నారు. వీటి ద్వారా రూ.23,608 కోట్ల పెట్టుబడులు రాగా, 69,900 ఉద్యోగ అవకాశాలు అభిస్తాయని

# గ్రూప్-1... పునఃమూల్యాంకనం చేయాలి

## హైకోర్టులో పిటిషన్.. టీజీపీఎస్సీకి నోటీసులు జారీ

**హైదరాబాద్, మార్చి 24, (అక్షరం న్యూస్):**
గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పత్రాలను పునఃమూల్యాంకనం చేసేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఎస్.నరేశ్ మరో 22 మంది అభ్యర్థులు ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం విచారణ చేపట్టింది. పేపర్లు దిద్దడానికి టీజీపీఎస్సీ నియమించిన ఇవాల్యుయేటర్లు ఆయా సబ్జెక్టుల్లో విషయ నిపుణులు కాదని పిటిషనర్ల తరఫు న్యాయవాది పేర్కొన్నారు. మూల్యాంకనకర్తలకు అటు తెలుగు గానీ ఇటు ఉర్దూ కానీ రాదని.. వారు ఇక్కడి విషయ నిపుణులు కాదని తెలిపారు.




# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇక డ్రిల్లింగ్.. బ్లాస్టింగ్!



**సొరంగం తవ్వకాన్ని కొనసాగించేందుకు, ప్రస్తుత సహాయక చర్యలకు ఇదే విధానం**
**సీఎం రేవంత్‌కు అధికారుల ప్రతిపాదన**
**నిపుణుల కమిటీని నియమించి, కేంద్రం అనుమతి పొందాలన్న సీఎం**

**హైదరాబాద్, మార్చి 24, (అక్షరం న్యూస్):**
శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో ఇకపై డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానం అనుసరించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. సొరంగం తవ్వకం కొనసాగింపుతోపాటు ప్రస్తుతం టన్నెల్ ప్రమాదస్థలి వద్ద చేపడుతున్న సహాయక చర్యల్లో కూడా ఈ విధానాన్ని అమలు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. సోమవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# హైడ్రా పేరుతో దందా చేస్తే జైలుకే


హైడ్రా చీఫ్ రంగనాథ్ వార్నింగ్



# ఉగాది నుంచి.. సన్నబియ్యం

**హైదరాబాద్, మార్చి 24, (అక్షరం న్యూస్):**
రేషన్ కార్డుల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి సన్నబియ్యం పంపిణీ చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. అర్హులైన రేషన్ కార్డుదారుల ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. దొడ్డుబియ్యం స్థానంలో నాణ్యమైన సన్నబియ్యం ఇవ్వనుంది సర్కార్. పేదలకు పోషకాహారం అందించేందుకు






పట్టపగలు హైదరాబాద్‌లో న్యాయవాది

# దారుణ హత్య..!

**హైదరాబాద్, మార్చి 24, (అక్షరం న్యూస్):**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నగరంలో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. ఆదివారం ఓ వ్యక్తిని పాత కక్షల నేపథ్యంతో దారుణంగా నరికి చంపిన సంగతి తెలిసిందే.

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాకపోతే

# రాజకీయాలకు స్వస్తి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 24, (అక్షరం న్యూస్):**
తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం కలే అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో కోమటిరెడ్డి మాట్లాడుతూ వందకు వంద శాతం మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఒక వేళ అలా జరుగకపోతే తాను రాజకీయాల నుంచి

# వారంలో విస్తరణ!

జిల్లాకు చెందిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిలకు అవకాశం ఇవ్వాలనే అంశంపై చర్చ జరిగినట్టు సమాచారం. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకాటి శ్రీహరి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సుదర్శన్‌రెడ్డిల పేర్లు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలిసింది. సుదర్శన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుబట్టినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. సుదీర్ఘంగా చర్చించిన తర్వాత నెలకొన్న పరిస్థితిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, వాకాటి శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి పేర్లు ముందు వరసలో ఉన్నట్టు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్ర మంత్రివర్గంలో మొత్తం ఆరుగురికి చోటు కల్పించే అవకాశం ఉన్నప్పటికీ ప్రస్తుతానికి నలుగురికే చోటు కల్పించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరో రెండు మంత్రి పదవుల భర్తీపై ఎలాంటి చర్చా జరగలేదని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

మంత్రివర్గంలో ఎస్టీకి అవకాశం కల్పించాలనే డిమాండ్ కీలకంగా వినిపిస్తోంది. దీనిపైనా చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో ఎస్టీ లంబాడా సామాజిక వర్గానికి అవకాశం కల్పించలేని పక్షంలో డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం ఇస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. పీసీసీ, కార్పొరేషన్ పదవులపైనా చర్చ జరిగినట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్ గౌడ్ స్పష్టం చేశారు. విస్తరణ, పీసీసీ పదవులు, సంక్షేమ పథకాలపై అధిష్ఠానం పెద్దలతో చర్చించామన్నారు. అన్ని విషయాలను వారికి వివరించామని అన్నారు. ఏఐసీసీ బయట ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాదిన్నర పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ వివరాలు అడిగి తెలుసుకున్నారని చెప్పారు. ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రంలో ఆ రెండూ అమలు అవుతున్న తీరును ఆరా తీశారని చెప్పారు. సమీకృత గురుకులాల గురించి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. కార్పొరేషన్ చైర్మన్లు, బోర్డుల నియామకంపై కూడా చర్చ జరిగిందని వెల్లడించారు. త్వరలోనే అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గాలపై అధిష్ఠానంతో ఇదే చివరి సమావేశమని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# కరువు ప్రాంతాలకు ఒక్క పంట నీరివ్వండి

**హైదరాబాద్, మార్చి 24, (అక్షరం న్యూస్):**

కరువు పీడిత ప్రాంతాల్లో ఒక్క పంటకు నీరు ఇవ్వాలని తెలంగాణ కోరింది. ఏపీలాగా రెండో, మూడో పంటకు నీరు కావాలనడం లేదని గుర్తు చేసింది. ఉమ్మడి ఏపీకి బచావత్ ట్రైబ్యునల్ (కృష్ణా ట్రైబ్యునల్–1) కేటాయించిన 811 టీఎంసీల్లో 575 టీఎంసీలను తెలంగాణకు న్యాయమైన వాటా కింద కేటాయించాలని నివేదించింది. కృష్ణా జలాల కేటాయింపు విషయమై సోమవారం కృష్ణా ట్రైబ్యునల్–2 (జస్టిస్ బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్) ముందు తెలంగాణ న్యాయవాదులు ఎస్ఓసీ దాఖలు చేశారు. ఈ విషయమై సోమవారం మొదలైన తుది వాదనలు ఈ నెల 26న ముగుస్తాయి. ఏపీలో కృష్ణా నదీ జలాల్లో 323 టీఎంసీలను బేసిన్ ఆవలి ప్రాంతాలకు తరలిస్తున్నారని తెలంగాణ వాదించింది. తెలంగాణ 1,12,077 చదరపు కి.మీ విస్తీర్ణంలో ఉండగా, అందులో 52,232 చదరపు కి.మీ కృష్ణా బేసిన్ పొడవునే ఉందని గుర్తు చేసింది.

తెలంగాణలో కృష్ణా బేసిన్ వెంట రెండు కోట్ల మంది నివసిస్తుండగా, ఏపీలో 76లక్షల మందే నని పేర్కొంది. ఏపీ 36.45 లక్షల హెక్టార్ల భూమి సాగవుతుంటే.. 15.3 లక్షల హెక్టార్లలో మాత్రమే కరువు పీడిత ప్రాంతం ఉందని ట్రైబ్యునల్‌కు తెలంగాణ న్యాయవాదులు నివేదించారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుల్లో నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. బేసిన్ అవసరాలు తీరిన తర్వాతే అవతలి ప్రాంతాలకు తరలించాలని స్పష్టం చేశారు. ఏపీలో 40 బేసిన్‌లు ఉన్నాయని.. అందులో పెన్నా బేసిన్‌కు 344 టీఎంసీల నీటి లభ్యత ఉన్నా కృష్ణా బేసిన్ నుంచి 332 టీఎంసీల నీటిని తరలిస్తున్నదని పేర్కొన్నారు. బచావత్ ట్రైబ్యునల్ ప్రకారం ఏపీలో తలసరి నీటి లభ్యత 1892 క్యూబిక్ మీటర్లు ఉంటే, తెలంగాణలో 422 క్యూబిక్ మీటర్లేనని తెలిపారు. కనుక అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం తెలంగాణకు 575 టీఎంసీల నీటిని కేటాయించాలని వాదించారు. తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, ఏపీ నుంచి జయదీప్ గుప్తా వాదించారు.

# 2లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం

పేర్కొన్నారు. సోమవారం శాసనసభలో పరిశ్రమలు, ఐటీ, పురపాలక శాఖలకు సంబంధించి చర్చలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఐటీ ఎగుమతులు 31 శాతం నుంచి 11 శాతానికి పడిపోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎగుమతులు ఎంత ఉన్నాయనేది త్వరలో రాబోయే ప్రగతి నివేదికలో తెలుస్తుందన్నారు. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 26 శాతంగా ఉన్నాయని వెల్లడించారు. లైఫ్ సైన్సెస్ రంగంలో ఏడాదిలో రూ.36 వేల కోట్ల పెట్టుబడులతో దాదాపు 140కి పైగా కొత్త ప్రాజెక్టులను ఆకర్షించామని తెలిపారు. వీటిలో రూ.17 వేల కోట్లతో పలు ఫార్మా సంస్థలతో ఒప్పందాలు కూడా చేసుకున్నామని చెప్పారు.

కలెక్టర్‌ను చంపాలనుకున్నారు

రాష్ట్రానికి పెట్టుబడులు రావాలని తాము ప్రయత్నిస్తుంటే.. బీఆర్ఎస్ వాళ్లు మాత్రం కలెక్టర్‌నే చంపించేందుకు ప్రయత్నించారని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. మూసీపై తమ ప్రభుత్వం చేపట్టిందని సుందరీకరణ కాదని, పునరుజ్జీవం అని చెప్పారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న 11 జిల్లాల్లోని 72 గ్రామాలను కలిపి హెచ్ఎండీఏ పరిధిని విస్తరించామని మంత్రి తెలిపారు. ఇక మెట్రో రైల్ రెండో దశ డీపీఆర్‌ను కేంద్రం అనుమతి కోసం పంపామన్నారు. ఇక మునిసిపల్ శాఖ ద్వారా జీఐఎస్ హబ్‌ను నెలకొల్పామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. దీని ద్వారా జీహెచ్ఎంసీ పరిధిలోని ఆస్తులు, సమగ్ర బేస్ రిపోర్టు, ఇంటింటి సర్వే నిర్వహించనున్నామన్నారు. నగరంలో ఆధునిక లైటింగ్ వ్యవస్థను, ఆధునిక టెక్నాలజీతో కూడిన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్టు తెలిపారు. రూ.17,212 కోట్ల వ్యయంతో నగరంలో 7,444 కి.మీ మేర మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేశామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. రూ.1,964 కోట్లతో గోదావరి తాగునీటి సరఫరా ప్రాజెక్టు–1ని ప్రారంభించడం, రూ.1,700 కోట్లతో జీహెచ్ఎంసీ పరిధిలో నీటి సరఫరాకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. రూ.1,500 కోట్లతో రాష్ట్రంలో మిస్సింగ్ లింకు రహదారులను నిర్మించనున్నట్టు తెలిపారు. వరంగల్ అభివృద్ధి కోసం కూడా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.

మునిసిపాలిటీల ఏర్పాటు బిల్లుల ఆమోదం

ములుగు జిల్లాలో ములుగు, ఖమ్మం జిల్లాలో కల్లూరు, మేడ్చల్ జిల్లాలోని అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపల్లి, కామారెడ్డి జిల్లాలోని బిచ్కుందను కలిపి మొత్తం 6 కొత్త మునిపాలిటీలను ఏర్పాటు చేసే బిల్లును శాసనసభ సోమవారం ఆమోదించింది. దీంతోపాటు కొత్తగూడెం నగరపాలక సంస్థను ఏర్పాటుచేసే బిల్లుకూ ఆమోదం తెలిపింది. మరోవైపు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని 12,848 గ్రామ పంచాయతీల్లో నుంచి 79 పంచాయతీలను తొలగించి మునిసిపాలిటీల్లో కలిపే బిల్లునూ ఆమోదించింది.

రియల్ ఎస్టేట్ కంపెనీలా ఐఐసీ: ఏలేటి

టీజీఐఐసీ రియల్ ఎస్టేట్ కంపెనీలా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ప్రభుత్వం ఎంచుకున్న మార్గమేంటో తెలియడంలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సుమారు 6లక్షల పెళ్లిళ్లయ్యాయని, వారందరికీ తులం బంగారం ఎప్పుడిస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ఎమ్మెల్యేలకు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు నిర్వహించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కోరారు.

# ఉగాది నుంచి.. సన్నబియ్యం

ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ రోజున సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సన్నబియ్యం పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీకి సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గమైన హుజూర్ నగర్‌లో ఈ పథకాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ నెల 30న ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌కు సీఎం రేవంత్ వస్తున్నారు.

రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కావాలి. ఈ స్థాయిలో బియ్యం కావాలంటే 36 లక్షలమెట్రిక్ టన్నుల ధాన్యం అవసరం. ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 89.95 లక్షల రేషన్ కార్డులుండగా.. 2.81 కోట్ల మంది లబ్ధిదారులున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన నేపథ్యంలో ఈ సంఖ్య పెరిగే అవకాశముంది.

రాష్ట్ర జనాభాలో 84 శాతం మందికి సన్నబియ్యం పంపిణీ జరగనుంది. ఈ పథకం ద్వారా పంపిణీ అయ్యే నాణ్యమైన సన్నబియాన్ని లబ్ధిదారులు పూర్తిగా వినియోగించే అవకాశం ఉంది. ఇప్పటివరకు ప్రజా పంపిణీ అందించిన దొడ్డు బియ్యాన్ని లబ్ధిదారులు తినలేకపోయారని, ఆ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, రీసైక్లింగ్ జరుగుతుండేది. సన్నబియ్యం ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా తమ ప్రభుత్వం ఆహార భద్రతలో భాగంగా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పథకాన్ని అమలు చేయనుందని మంత్రి ఉత్తమ్ చెబుతున్నారు. హుజూర్ నగర్‌లో సీఎం రేవంత్ సన్నబియ్యం పంపిణీ పథకాన్ని లాంచనంగా ప్రారంభించనున్నారు. హుజూర్ నగర్‌లో పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పెద్దఎత్తున ప్రారంభించనున్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారని మంత్రి ఉత్తమ్ చెప్పారు.

# ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇక డ్రిల్లింగ్.. బ్లాస్టింగ్!

అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని బయటికి తీసుకొచ్చేందుకు అవసరమైన సహాయక చర్యలు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. వీటిని నిరంతరం దగ్గరుండి పర్యవేక్షించేందుకు ఐఏఎస్ అధికారి శివశంకర్ లోతేటిని ప్రత్యేకాధికారిగా నియమించాలని సీఎస్ శాంతికుమారికి సూచించారు. ఈ సందర్భంగా ప్రమాదస్థలిలో నెల రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యల పురోగతిని రెవెన్యూ (విపత్తు నిర్వహణ విభాగం) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్, ఆర్మీ కల్నల్ పరీక్షిత్ మెహ్రా.. ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం 700 మంది సిబ్బంది ఆపరేషన్‌లో నిమగ్నమైనట్లు తెలిపారు.

పవర్ పాయింట్ ప్రజెంటేషన్..

టన్నెల్‌లో ప్రమాదం జరిగిన నాటి పరిస్థితి, ప్రస్తుత పరిస్థితి, రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్న తీరుపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. శ్రీశైలం (ఇన్‌లెట్) నుంచి సొరంగంలో 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగినందున.. గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా మారిందని సీఎంకు తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 30 మీటర్ల మేర ప్రదేశాన్ని అత్యంత ప్రమాదకర జోన్‌గా గుర్తించినట్లు నివేదించారు. అయితే ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకోవడానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇన్‌లెట్ వైపు నుంచి టీబీఎంను పూర్తిగా తొలగిస్తున్నందున.. ఇకపై డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ విధానంలో టన్నెల్ తవ్వకం చేపట్టడం ఉత్తమమని అధికారులు నివేదించగా.. ఇందుకోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం నిర్దేశించారు. ఒక ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ నివేదికతో కేంద్ర మంత్రిత్వశాఖల నుంచి డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ విధానానికి అనుమతి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఏప్రిల్ 10 కల్లా రెస్క్యూ ఆపరేషన్ పూర్తి..

టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిలో ఇప్పటికి ఒక్కరి మృతదేహం మాత్రమే లభ్యమైన నేపథ్యంలో.. మిగిలిన ఏడుగురి ఆచూకీ కనుగొనేందుకు ఎంత సమయం పడుతుందని సీఎం రేవంత్ ఆరా తీశారు. దీంతో ఏప్రిల్ 10వ తేదీ కల్లా రెస్క్యూ ఆపరేషన్ పూర్తవుతుందని అధికారులు తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌కు కూడా డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ విధానమే మేలు అని అధికారులు చెప్పగా.. వెంటనే నిపుణుల కమిటీని వేసి అనుమతులు సాధించాలని సీఎం అన్నారు. ఇదిలా ఉండగా.. ఇన్‌లెట్ టీబీఎంపైనే టన్నెల్ పైకప్పు కూలడంతో ఇప్పటికే అది దాదాపుగా ధ్వంసమయిందని అధికారులు తెలిపారు. దాని భాగాలను కట్ చేస్తున్నామని చెప్పారు. ఆ స్థానంలో కొత్త టీబీఎం కాకుండా ఇన్‌లెట్ వైపు పూర్తిగా సొరంగం తవ్వకానికి డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానం అనుసరించాలని అన్నారు. ఔట్‌లెట్ వైపు మాత్రమే టీబీఎంకు త్వరలో బేరింగ్‌ను అమర్చి వినియోగించాలని నివేదించగా.. సీఎం అంగీకరించారు. ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ మిశ్రా, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరాం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఎన్జీఆర్ఐ, జీఎసఐ, సింగరేణి, హైడ్రా, ఫైర్ సర్వీసెస్ ప్రతినిధులు, ఎస్ఎల్బీసీ పనులు చేపడుతున్న కాంట్రాక్టు కంపెనీ జేపీ అసోసియేట్స్ ఎండీ పంకజ్‌గౌర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ పాల్గొన్నారు.

## హైడ్రా పేరుతో దందా చేస్తే జైలుకే

**హైదరాబాద్, మార్చి 24, (అక్షరం న్యూస్):**

హైడ్రా పేరుతో ఇక సెటిల్‌మెంట్లు చేస్తే ఊరుకునేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. నేడు ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హైడ్రా పేరుతో సెటిల్ మెంట్లు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

## గూప్-1... పునఃమూల్యాంకనం చేయాలి

టీజీపీఎస్సీ మార్చి 13న ఇచ్చిన పత్రికా ప్రకటనలో దేశవ్యాప్తంగా 12 సబ్జెక్టుల్లో నిపుణులైన 351 మూల్యాంకనకర్తలను నియమించినట్లు తెలిపిందని, కానీ పరీక్షల్లో మొత్తం 18 సబ్జెక్టులు ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై టీజీపీఎస్సీ న్యాయవాది పీఎస్ రాజశేఖర్ వాదిస్తూ.. ఫలితాలు ఇంకా విడుదలే కాలేదని.. ఈ దశలో పిటిషన్ వేయడం తొందరపాటు చర్య అవుతుందని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. వివరణ ఇవ్వాలని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం, టీజీపీఎస్సీకి నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణ ఏప్రిల్ 21కి వాయిదా పడింది.

## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాకపోతే రాజకీయాలకు స్వస్తి

తప్పుకుంటా అని అన్నారు. తన సవాల్‌కు కేటీఆర్ సిద్ధమేనా? అని ప్రశ్నించారు. ప్రభాకర్ రావు విదేశాల నుంచి వస్తే.. కేసీఆర్ కుటుంబం తప్పకుండా జైలుకు వెళ్తుందని అన్నారు. తాము ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఐదు అమలు చేశామని, మిగిలినవి కూడా అతి త్వరలో అమలు చేస్తామని తెలిపారు.

## పట్టపగలు హైదరాబాద్‌లో న్యాయవాది దారుణ హత్య..!

ఈ ఘటన మరువక ముందే సోమవారం ఉదయం పట్టపగలు మరో దారుణం చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగా ఓ లాయర్ దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే..

చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్‌లో సోమవారం ఉదయం ఓ లాయర్ దారణహత్యకు గురయ్యాడు. అంబేద్కర్‌వాడలో న్యాయవాది ఇజ్రాయెల్‌ను దస్తగిరి అనే వ్యక్తి కత్తితో పొడిచాడు. తీవ్రగాయాల పాలైన అతడిని వెంటనే అపోలో ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ లాయర్ ఇజ్రాయెల్ మృతి చెందాడు. అసలేం జరిగిందంటే..

అడ్వకేట్ ఇజ్రాయెల్ ఇంట్లో ఓ మహిళ కిరాయికి ఉంటున్నది. ఆమెను దస్తగిరి అనే ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గతకొంతకాలంగా వేధిస్తున్నాడని ఇజ్రాయెల్‌ను ఆశ్రయించింది. దీంతో బాధితురాలి తరఫున ఇజ్రాయెల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న దస్తగిరి లాయర్ ఇజ్రాయెల్‌పై కక్షపెంచుకున్నాడు. నాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా? అంటూ దస్తగిరి ఈ రోజు ఉదయం అడ్వకేట్‌పై దాడిచేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదుచేసి నిందితుడిన అదుపులోకి తీసుకున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఈ దారుణం చోటు చేసుకోవడంతో స్థానికులు భయంతో హడలెత్తిపోయారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎంఎంటీఎస్‌లో అత్యాచార యత్నం

**ఒంటరి యువతిపై దుండగుడి దాష్టీకం**

**భయంతో రైలు నుంచి దూకిన యువతి**

**గాంధీ ఆస్పత్రికి తరలించిన రైల్వే సిబ్బంది**

**పరారీలో నిందితుడు.. అతడి ఫొటో గుర్తింపు**

**హైదరాబాద్, మార్చి 24, (అక్షరం న్యూస్):**

ఎంఎంటీఎస్ రైలులో దారుణం జరిగింది. మహిళా బోగీలో ఒంటరిగా ఉన్న యువతిపై గుర్తు తెలియని వ్యక్తి లైంగిక దాడికి యత్నించాడు. దీంతో ఆమె భయపడి రైలు నుంచి దూకింది. బాధితురాలిని రైల్వే సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని అనంతపురం జిల్లాకు చెందిన యువతి(23) స్విగ్గీలో పనిచేసుకుంటూ మేడ్చల్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటోం ది. ఈ నెల 22న సెల్‌ఫోన్ రిపేర్ కోసం సికింద్రాబాద్‌కు వచ్చింది. తిరిగి హాస్టల్‌కు వెళ్లేందుకు రాత్రి 7 గంటల సమయంలో తెల్లాపూర్ నుంచి మేడ్చల్ వైపు వెళ్లే ఎంఎంటీఎసలోని మహిళల బోగీలోకి ఎక్కింది. ఆమెతోపాటు ఉన్న మరో ఇద్దరు మహిళలు అల్వాల్ స్టేషన్‌లో దిగిపోవడంతో బాధితురాలు ఒంటరిగా ఉంది. యువతి సెల్‌ఫోన్ చూసుకుంటుండగా గుర్తు తెలియని యువకుడు(23) బోగీలోకి ప్రవేశించాడు. ఒంటరిగా ఉన్న ఆమె పట్ల అసభ్యం గా ప్రవర్తించాడు. బలవంతం చేసే ప్రయత్నం చేయడంతో భయపడిన యువతి కదులుతున్న రైలు నుంచి దూకేసింది. గాయాలతో ఉన్న ఆమెను గుర్తించిన స్థానికులు.. పోలీసులు, 108కు సమాచారం అందించారు. దీంతో జీఆర్పీ సిబ్బంది అక్కడికి చేరుకుని బాధితురాలిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. కాగా, ఆస్పత్రికి వెళ్లిన రైల్వే ఎస్పీ చందనా దీప్తి బా?ధితురాలిని పరామర్శించారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం యువతి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. మాట్లాడలేని స్థితిలో ఉన్న ఆమె నుంచి అతికష్టం మీద వివరాలను సేకరించామని తెలిపారు. కాగా, అత్యాచార యత్నం చేసింది మేడ్చల్ సమీపంలోని గౌడవల్లికి చెందిన మహేశ్‌గా పోలీసులు గుర్తించారు. నిందితుడిగా అనుమానిస్తున్న ఒకరి ఫొటోను బాధితురాలికి చూపించగా.. ఆమె అతడేనని నిర్ధారించింది. మహేశ్‌పై నగరంలోని పలు పోలీస్‌స్టేషన్లలో చాలా కేసులు ఉన్నాయి.

బండి సంజయ్ చొరవతో యశోదాకు..

రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆస్పత్రిలో ఉన్న బాధితురాలిని మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్‌తో కలిసి ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా సబిత మాట్లాడారు. బాధితురాలిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అందాల పోటీలు కాదు, మహిళలకు భద్రత కల్పించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి గాంధీ ఆస్పత్రిలో బాధితురాలిని పరామర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన మేరకు బాధితురాలిని యశోద ఆస్పత్రికి తరలించారు. యువతి కుటుంబ సభ్యులతో బండి సంజయ్ ఫోన్‌లో మాట్లాడారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభు త్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. బీజేపీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, హరీష్ బాబుతోపాటు పలువురు బీజేపీ నేతలు ఆస్పత్రిలో బాధితురాలిని పరామర్శించారు. ఇంత దుర్మార్గం జరిగినా నిందితుడి అరెస్టులో జాప్యం చేయడం సరికాదన్నారు.

ఇదేనా ఇందిరమ్మ రాజ్యం: హరీశ్‌రావు

రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన తెలంగాణ సమాజాన్ని కలచివేసిందని, రాజధానిలోనే ఇలాంటి దారుణాలు జరుగుతుంటే ప్రభు త్వం, పోలీసు, రైల్వే యంత్రాంగం ఏం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారిపోవడానికి హోంమంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతగాని పాలనే కారణమని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాదిలో అత్యాచార కేసులు 29 శాతం పెరిగాయని డీజీపీ ప్రకటించారని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రగల్భాలు పలకడం కాదని.. ముందు మహిళల ప్రాణాలకు భద్రత కల్పించాలని హరీశ్ రావు విమర్శించారు.

# రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలి - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పంటల మార్పిడి విధానం అమలుపై రైతులు దృష్టి సారించాలి..**
**రైతులలో నమ్మకం కలిగించేలా వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేయాలి..**
**మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా సంఘం సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ వైరా /మార్చి 24 (అక్షరంన్యూస్)**

రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, వైరా కృషి విజ్ఞాన్ కేంద్రంలో నిర్వహించిన మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా సంఘం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి 1950 తరువాత దేశంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆహార సంక్షోభ ప్రమాదం వచ్చినప్పుడు ఆధునిక పద్ధతులలో వ్యవసాయంపై దృష్టి సారించి, హరిత విప్లవం లక్ష్యంగా కృషిచేసి ప్రస్తుతం దేశ అవసరాలకు మించి పండించే స్థాయికి చేరుకున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గత 15 నుంచి 20 సంవత్సరాలుగా రైతుల ఆదాయం తగ్గుతుందని అన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా కూడా రైతులు నష్టపోతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతులు ఏ పంట పండించాలనే అంశంపై విస్తృతంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.

వరిపై రైతులు అధికంగా ఆధారపడటం మంచిది కాదని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని, వారికి ప్రత్యామ్నాయ పంటలపై అవసరమైన సహాయ, సహకారాలు, మార్కెటింగ్ అవకాశాలు చూపకపోవడం వల్ల వరి పంట విస్తీర్ణం విపరీతంగా పెరుగుతుందని అన్నారు. గతంలో సంవత్సరానికి 40 వేలు ఎకరానికి వరిపై వచ్చేదని, ప్రస్తుతం 20 వేల రూపాయల లాభం రాకపోయినా అదే పంటను కొనసాగిస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రాగన్ ఫ్రూట్ వంటి ఇతర లాభసాటి పంటల సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని అన్నారు. రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది రెగ్యులర్ గా ఇంటరాక్ట్ అవుతూ ప్రత్యామ్నాయ పంటలపై సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. రైతుల దృష్టి కోణంలో పరిశోధనలు జరగాలని కలెక్టర్ తెలిపారు. నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించి నమ్మకం కలిగించాలని అన్నారు. ల్యాబ్ టు ల్యాండ్ విధానం అమలుపై దృష్టి సారించాలని అన్నారు.

మన రాష్ట్రంలో ప్రభుత్వాలు రైతులకు ఆధునిక సాగు పద్ధతులు అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించిందని, రైతు వేదికల నిర్మాణం, రైతు నేస్తం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతు నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ముందుండి సాగు పద్ధతులపై మార్పు తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామం, మండలం, డివిజన్, జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, మండల స్థాయిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ ఆధ్వర్యంలో 7 శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. నీటి పారుదల, విద్యుత్తు, రెవిన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని అన్నారు. సమన్వయంతో పనిచేయడం వల్ల ఖమ్మం జిల్లాలో ఎకరం పంట కూడా ఎండిపోకుండా ఉందని అన్నారు. రైతులకు క్షేత్ర స్థాయిలో సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా మనమందరం పని చేయాలని అన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న చట్టాలు, వ్యవస్థ నుంచే మంచి మార్పు తీసుకుని రావచ్చని అన్నారు. యువత వ్యవసాయ రంగంలోకి రావడం లేదని, భవిష్యత్తులో దేశ ఆహార భద్రత మరోసారి ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ ఎం యాదాద్రి, వరంగల్ ఆర్. ఏ.ఆర్.ఎస్. అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఆర్.ఉమా రెడ్డి, డిడిఏ సింగా రెడ్డి, ఆర్.ఈ. ఏ.సి. మెంబర్ టి. రాణాప్రతాప్, సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మం వ్యవసాయ అధికారులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం ...

**అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు..**
**పట్టుబట్టి కార్పొరేషన్ సాధించిన కూనంనేని..**
**సహకరించిన మంత్రులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని.**

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 24/ అక్షరం న్యూస్ –**

: కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీతో పాటు సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీలు కలుపుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈ మేరకు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు. కార్పొరేషన్ ఏర్పాటు బిల్లుకు ఆమోదం తెలపడంతో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆనందం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటిల్కు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఆమోదం లభించడంతో గవర్నర్ ఆమోదంతో త్వరలో గెజిట్ విడుదల కానుంది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే కార్పోరేషన్ ఏర్పాటు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసి సాధించానని, కొద్ది రోజుల్లోనే కొత్తగూడెం ప్రాంతం నగరాలకు తీసిపోని విధంగా అన్ని రంగాల్లో అవృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటు వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రజల ఆస్తులకు సరైన విలువ పెరుగుతుందన్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తున్న కొత్తగూడెం ప్రాంతం మరిన్ని పరిశ్రమల ఏర్పాటుకు దారులు ఏర్పడతాయని తద్వారా ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగుపడతాయని, జిల్లాలో విస్తారంగా ఉన్న బొగ్గు, విద్యుత్, అటవీ, ఖనిజ సంపద ఆదారిత పరిశ్రమల ఏర్పాటు వేగవంతం కానుందన్నారు. ఎప్పటినుంచో నిలిచిపోయిన పాల్వంచ ఎన్నికలకు అడ్డంకులు తొలిగిపోయాయని తెలిపారు. గెలిచిన 15 నెలల కాలంలోనే కార్పొరేషన్ సాధించి నియోజకవర్గ ప్రజలకు గెలుపు ఫలాలు అందించడం పట్ల అన్ని వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుకు నిరంతరం కృషి చేసిన శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.



# సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీలో మౌలిక వసతులు మెరుగుపరచాలి.

## -ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 24 / అక్షరం న్యూస్**

– సత్తుపల్లి ఉద్యోగుల పి.వి.ఎన్ కాలనీలో మౌలిక వసతులు మెరుగుపరచాలని ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సోమవారం సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ ను కోరారు. సత్తుపల్లిలో జె.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జె.వి.ఆర్ సి.హెచ్.పి లో విధుల నిర్వహిస్తున్న ఉద్యోగులు నివసించుటకు యాజమాన్యం సుమారు మూడు సంవత్సరాల క్రితం సత్తుపల్లిలో సింగరేణి క్వార్టర్స్ నిర్మించినప్పటికీ ఇప్పటివరకు కూడా కాలనీలో అనేక సమస్యల వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని సింగరేణిలో ఎక్కడ లేని విధంగా అత్యధిక ఉత్పత్తి మరియు రవాణా సత్తుపల్లి నుండి జరుగుతున్నప్పటికీ ఉద్యోగుల కాలనీలో ఇప్పటివరకు కమ్యూనిటీ హాల్ , స్విమ్మింగ్ పూల్ , పార్క్ , టెంపుల్ , వాకింగ్ ట్రాక్ , ఓపెన్ జిమ్ , సూపర్ బజార్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా సత్తుపల్లిలో డిస్పెన్సరీని అన్ని సౌకర్యాలతో ఆధునికరించాలని సత్తుపల్లిలో సింగరేణి సంస్థ లో ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 4,500 ఉద్యోగుల కుటుంబాలు ఆధారపడి ఉన్నారని వారి ఆరోగ్య విషయమై డిస్పెన్సరీలో సరిపడే విధంగా స్టాఫ్ ని నియమించాలని కోరారు. ప్రస్తుతం డిస్పెన్సరీ లో ఉన్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ లను ఇతర ఉద్యోగులను కొనసాగించాలని కోరారు. జేవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ సానుకూలంగా స్పందించి తమపై అధికారులతో చర్చించి సాధ్యమైనంత తొందరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య , బ్రాంచ్ కమిటీ నాయకులు క్రాంతి కుమార్ , నాగ ప్రకాష్ , కాసర్ల సమ్మయ్య , రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , రామచందర్ , దావూద్ , నరేందర్ , రత్నాకర్ , కలవల శ్రీనివాస్ , పొట్టి కిరణ్ , మురళి , వెంకటస్వామి , జనగామ శ్రీనివాస్ , షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గా మెండు రాజమల్లు నియామకం.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 24/ అక్షరం లీగల్ న్యూస్ - :**

తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు మెండు రాజమల్లు ను స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ద్వారా నియామక ఉత్తర్వులు మెండు రాజమల్లు అందుకున్నారు. అనంతరం కొత్తగూడెం చీఫ్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్( ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ) బత్తుల రామారావు కు నియామక ఉత్తర్వులు అందజేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరము జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్టేట్ కోర్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ గొల్లపూడి భానుమతి చీఫ్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ బత్తుల రామారావు, రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ, స్పెషల్ పబ్లిక్ ప్రాసీక్యూటర్ వెలగల నాగిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు పలివెల సాంబశివరావు, రమేష్ కుమార్, సూరెడ్డి రమణారెడ్డి, గాదె సునంద, అడపాల పార్వతి, జీ.కే. అన్నపూర్ణ, పురోహితులు కొండవీటి దత్తాత్రేయ శర్మ బృందము, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మెండు రాజమల్లు నేపథ్యము వరంగల్ జిల్లా అప్పటి వరంగల్ తాలూకా ప్రస్తుత గీసుగొండ మండలము ఏలకుర్తి హవేలీ కి చెందిన మెండు రాజమల్లు ప్రముఖ సీనియర్ న్యాయవాది సానికొమ్ము కాసిరెడ్డి వద్ద న్యాయవాది గుమస్తాగా పనిచేస్తూ ఇక్కడే సెటిల్ అయ్యాడు. 1994 – 97 లో సి ఆర్ రెడ్డి కళాశాల నుండి జిల్లా లా పట్టా పుచ్చుకొని అప్పటి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్లో 1998 లో నాయవాది గా నమోదయ్యారు.



## ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -24(అక్షరం న్యూస్ )**

తమ డిమాండ్ల సాధన కోసం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ముస్తాబాద్ ఆశా కార్యకర్తలను ముస్తాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తుంటే అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వం తక్షణమే తమకు వేతనాలు పెంచి, ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మంజుల మాధవి, శైలజ కరుణ దేవలక్ష్మి, గంగ జ్యోతి,లావణ్య అనురాధ, పద్మ, రాధా, లక్ష్మి తదితరులు ఉన్నారు

# సెంట్రల్ లైటింగ్ పనుల జాప్యంపై ప్రజావాణి లో కలెక్టర్ కి ఫిర్యాదు



**-ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు మావురపు మాహేష్**
**-సెంట్రల్ లైటింగ్ పనుల జాప్యం వల్ల -వ్యాపారస్తులు,ప్రయాణీకులు,ప్రజల ఎదుర్కుంటున్న**
**-ఇబ్బందుల పట్ల కలెక్టరేట్ ప్రజావాణి లో ఫిర్యాదు**

**చొప్పదండి/ కరీంనగర్,మార్చి 24 (అక్షరం న్యూస్)**

చొప్పదండి పట్టణం లో నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనుల వల్ల వ్యాపారస్తులు,ప్రయాణీకులు,విద్యార్థులు పడుతున్న తీవ్ర ఇబ్బందుల పట్ల బీఆరెస్ నాయకుడు మావురపు మహేష్ కలెక్టరేట్ ప్రజావాణి లో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనులు 16 నెలలుగా నిలిపివేయడంతో వ్యాపారస్తులు,ప్రయాణీకులు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల ఎదురుకుంటున్నారని అన్నారు.

రోడ్డు వెడల్పు చేయకుండానే డివైడర్ నిర్మించడంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రయాణీకులు ప్రమాదాల భారిన పడుతున్నారని,రోడ్డు పై మట్టి పేరుకుపోవడంతో దుమ్ము ధూళితో వ్యాపారస్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారని,పట్టణ రోడ్డు అంతా గుంతల మాయం అయిందని అన్నారు. ఈ సమస్య పట్ల జిల్లా పాలనాధికారితో మాట్లాడి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికయినా వెంటనే సెంట్రల్ లైటింగ్ పనులు తిరిగి మొదలు పెట్టి పనులు పూర్తి చేయాలని మహేష్ అన్నారు.

# బాధిత కుటుంబం కు ముదిరాజ్ సంఘం ఆర్థిక సాయం అందచేత



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-24(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండల కేంద్రం లో ఇటీవల అన్న వేని (గురుకు)సత్యం మృతి చెందడంతో వారి కుటుంబం ను ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘము సభ్యులు సోమవారం పరామర్శించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు

మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రు. 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. నిరుపేద కుటుంబం ను దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల రాంగోపాల్ , ప్రధాన కార్యదర్శి పిట్ల విట్టల్, మాజీ ఎం పి టి సి గజ్జల రాజు, గొడుగు శంకర్, జాల బిక్షపతి, శ్రీకాంత్, నర్సింలు, రాజ మల్లయ్య, విద్యాధర్, బిక్షపతి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణిలో 57అర్జీలు స్వీకరణ

**యాదాద్రి భువనగిరి, మార్చి 24 (అక్షరం న్యూస్)**

జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 43, మున్సిపాలిటీ 3,జిల్లా పంచాయతీ శాఖ 3,గ్రామీణాభివృద్ధి శాఖ 2,దేవాదాయ శాఖ , సంక్షేమ ,లేబర్, వ్యవసాయ, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ అందించిన కోనేరు చిన్ని





**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 24/అక్షరం న్యూస్ –** ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సోమవార కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద గల జామ మజీద్ లో ఇఫ్తార్ అందించి, ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధన లో పాల్గోని, పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని). ఈ సందర్భంగా కోనేరు చిన్ని మాట్లాడుతూ కోనేరు కుటుంబానికి మొదటి నుండి ముస్లిం సోదరులు చాలా దగ్గరగా, అండగా ఉంటున్నారు అని అదే విధంగా జామా మసీద్ అభివృద్ధికి కృషి చేస్తామని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కంచర్ల చంద్రశేఖర్, కొత్తగూడెం క్లబ్ సెక్రెటరీ కోనేరు పూర్ణచంద్రరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, మాజీ మున్సిపల్ కౌన్సలర్ ఎస్.కె మసూద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, కృష్ణ, రవి గౌడ్, సిరాజ్, యాకూబ్, ముస్లిం సోదరులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది



# శ్రవణ్ కుమార్‌కు ముందస్తు బెయిల్

### ప్రభాకరరావు బెయిలు పిటిషన్ విచారణ వాయిదా

**హైదరాబాద్ మార్చ్ 24/అక్షరం న్యూస్ –**

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడ శ్రవణ్ కుమార్ కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది.. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టు ఆయన వేసిన పిటిషన్ పై నేడు తుది విచారణ జరిగింది.. ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం కొన్ని షరతులతో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్వర్వులు జారీ చేసింది.. ఈ కేసులో విచారణకు ఎప్పుడు పిలిచినా పోలీసుల ఎదుట హాజరుకావాలని శ్రవణ్ సూచించింది.. ఈ కేసు గురించి ఎక్కడా మాట్లాడవద్దంటూ ఆదేశాలిచ్చింది.. ఈ కేసు విచారణ ప్రారంభమైనప్పటి నుంచి శ్రవణ్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.. అటు తర్వాత ఆయన అమెరికాకు చేరుకున్నారు.. దీంతో ఇప్పటికే ఆయనపై పోలీసులు రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేశారు.. ఈ నేపథ్యంలోనే ఆయనకు ముందస్తు బెయిల్ సుప్రీం కోర్టు మంజూరు చేసింది.

ప్రభాకర్ రావు బెయిల్ పై విచారణ వాయిదా..

ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్ విచారణను తెలంగాణ హైకోర్టు రెండు వారాల పాటు వాయిదా వేసింది.. నేడు జరిగిన విచారణలో కౌంటర్ దాఖలుకు తమకు రెండు వారాలు సమయం కావాలని పోలీసుల తరుపు న్యాయవాది కోరారు.. అభ్యర్ధనను మన్నించి రెండు వారాలలోపు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, అప్పటి వరకు విచారణను వాయిదా వేస్తునట్లు హైకోర్టు పేర్కొంది.



కాగా, ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. తాను ఏ తప్పూ చేయలేదని, ఈ కేసులో తనను అక్రమంగా ఇరికించారని తెలిపారు. 30 ఏళ్లకు పైగా పోలీసు అధికారిగా వివిధ హోదాల్లో అత్యంత అంకితభావంతో పనిచేశానని, చట్టవిరుద్ధంగా ఏ పనీ చేయలేదని పేర్కొన్నారు. వామపక్ష తీవ్రవాదం, ఇస్లామిక్ టెర్రరిజంను కట్టడి చేయడంలో తాను కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. తన సర్వీసు మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి పలుమార్లు ప్రశంసలు అందుకోవడమే కాకుండా తన ప్రతిభను కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు సైతం శ్లాఘించాయని పేర్కొన్నారు. తాను క్యాన్సర్‌తోపాటు కొవిడ్ కారణంగా గొంతు, ఊపిరితిత్తులకు సోకిన ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లు తెలిపారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో తనకు వ్యతిరేకంగా పనికివచ్చే ఒక్క సాక్ష్యం కూడా లేదని, కేవలం ఇతర నిందితుల నేరాంగీకార వాంగ్మూలాలు తప్ప పోలీసుల వద్ద ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొన్నారు. దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టులో ప్రభాకరరావు తరుపు న్యాయవాది వాదించారు. దీనిపై పోలీసులు రెండు వారాలలో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వం న్యాయవాదిని కోరింది.

# బెట్టింగ్ యాప్ కేసు.. వారే టార్గెట్‌గా పోలీసుల యాక్షన్

**హైదరాబాద్ మార్చ్ 24/అక్షరం న్యూస్ –**

%ూఅఎష్ట్రశీతీ ాష్ట్రుఖుఖుశ్రీఖ ×అజవర్అస్త్రఛ్అశీఅ%: బెట్టింగ్ యాప్స్ కేసు.. పోలీసుల ఎదుట యాంకర్ శ్యామల

రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. 19 మంది బెట్టింగ్ యాప్ ఓనర్లపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. యాప్ల యజమానులే లక్ష్యంగా పోలీసుల చర్యలు చేపట్టారు. ఈ కేసులో సెలబ్రిటీలను సాక్షులుగా చేర్చే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. యాప్ నిర్వాహకులే టార్గెట్‌గా కొత్త సెక్షన్లు ప్రయోగిస్తున్నారు. మొత్తం 19 మందిని నిందితులుగా చేర్చి విచారణ చేపట్టనున్నారు. ఈ వ్యవహారంలో కోర్టులో మియాపూర్ పోలీసులు మెమో దాఖలు చేశారు. యాప్ ప్రమోషన్స్ చేసిన వాళ్ళ స్టేట్‌మెంట్ రికార్డ్ చేయనున్నారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేసిన వారిని ఛార్జ్ షీట్‌లో సాక్షులుగా చేర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.


ఇక.. బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసి వారిని విచారణకు పిలిచి వారి వద్ద నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తున్నారు పోలీసులు. ప్రమోటర్స్ స్టేట్‌మెంట్లనే కాకుండా బెట్టింగ్ యాప్స్ యాజమాన్యులను కూడా ఇందులో భాగస్వాములను చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇన్ఫ్లుయెన్సర్లను చార్జ్‌షీట్‌లో సాక్షులుగా పరిగణించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు బెట్టింగ్ ఇన్ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్ల చుట్టూ తిరిగి ఈ వ్యవహారం ఇప్పుడు బెట్టింగ్ యాప్స్ ఓనర్ల మెడకు చుట్టుకోబోతోంది.

మరోవైపు బెట్టింగ్ యాప్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఓవైపు ఇన్ఫ్లుయెన్సర్లను, యూట్యూబర్లను కూడా పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటి వరకు యాప్స్ ప్రమోషన్స్ చేసిన వారి మీదనే కేసులు నమోదు చేసిన పోలీసులు.. తాజాగా యాప్స్ ఓనర్స్‌పై ఫోకస్ చేశారు. ఇందులో భాగంగా సుమారు 19 మంది బెట్టింగ్ యాప్ ఓనర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇందులో వివిధ రకాల బెట్టింగ్ యాప్స్ ఉన్నాయి. వీరంతా కూడా కొంతకాలంగా ఈ బెట్టింగ్ యాప్స్‌కు యాజమానులుగా ఉన్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ వల్ల చాలా మంది నష్టపోయారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసిన వారిని మాత్రమే కాకుండా బెట్టింగ్ యాప్ ఓనర్లను లక్ష్యంగా చేసుకుని పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకు అనుగుణంగానే ప్రమోటర్లను కాకుండా బెట్టింగ్ యాప్ యాజమాన్యాలపై కేసులు నమోదు చేశారు.




# బెట్టింగ్ ఆప్ ఓనర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




**నిజామాబాద్ ప్రతినిధి మార్చ్ 24:(అక్షరం న్యూస్)** తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ మాఫియా విస్తృతంగా పెరిగిందని అనేకమంది మధ్యతరగతి యువత ఈజీ మనీకి అలవాటుపడి ఈ బెట్టింగ్ ఊబిలో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. సోమవారం అసెంబ్లీ లో ఆయన తన గళం వినిపించారు.ముందుగా ఆయన మాట్లాడుతూ యువత ఈ యాప్స్ వలన పెద్ద మొత్తంలో డబ్బు కోల్పోయి ఆర్థికంగా, మానసికంగా క్రుంగిపోయి ఆత్మహత్యలు చేసుకున్నారని, దాని కారణంగా వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు.ఈ మధ్య ఒక మీడియా పత్రికలో ఒక మాజీ మంత్రి ప్రమేయంతో ఈ యాప్స్ నిర్వాహణ జరిగిందని వస్తున్నా కథనాలపై విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం కేవలం కొందరు ప్రమోటర్లకు నోటీసులు పంపి కేసులు బుక్ చేసి చేతులు దులుపుకోవడానికే పరిమితం కాకుండా అసలైన దోషులను గుర్తించి ముఖ్యంగా యాప్ ఓనర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.దోషులను వదిలేస్తే వేల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని గతంలో డ్రగ్స్ కేసు నిరుకార్చినట్టు కాకుండా ఈ బెట్టింగ్ మాఫియా పై పూర్తి స్థాయి విచారణ జరపాలని దోషులు ఎంతటి వారినైనా ఉపేక్షిచకుండా చర్యలు తీసుకొవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఓ టి ఎస్ (వన్ టైం సెటిల్మెంట్) ద్వారా ఆస్తిపన్ను బకాయిలపై 90% వడ్డీ మాఫీ కల్పిస్తూ, ప్రిన్సిపాల్ ం 10 శాతం వడ్డీ చెల్లిస్తే పూర్తిగా పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించి ఈ పథకం ద్వారా జి హెచ్ ఎం సి 300–500 కోట్లు ఆదాయం సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు.కానీ తెలంగాణలోని 13 మునిసిపల్ కార్పొరేషన్లకు కూడా ఏలాంటి వెసులుబాటు కల్పించలేదని నిజామాబాదు వంటి కార్పొరేషన్లకు కూడా ఆస్థిపన్ను వడ్డీ మాఫీ వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేసారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

### అసెంబ్లీలో గళం విప్పిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**తెలంగాణ కేసరి**
**నిజామాబాద్ ప్రతినిధి మార్చ్ 24:** వడగండ్ల వాన గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రూరల్ నియోజక వర్గంలో సుమారు వెయ్యి ఎకరాల వరకు పంట నష్టం వాటిల్లిందని ఆదివారం క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించడం జరిగిందని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందివ్వాలని అసెంబ్లీలో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గళం విప్పారు. సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అసెంబ్లీ లో మాట్లాడుతూ..పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, ఎకరానికి పది వేల చొప్పున అందిస్తామని నిర్ణయం తీసుకున్నామని చెప్పినందున వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు , రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అట్లాగే గత ప్రభుత్వం హయాంలో పసుపు, ఎర్ర జొన్న కు కనీస మద్దతు ధర రాకపోవడంతో నిరసనలు చేసిన ఆర్మూర్, బాల్కొండ, రైతులపై ఒక్కొక్కరిపై నాలుగు, ఐదు కేసులు పెట్టడం జరిగిందని, మంచిప్ప 21 ప్యాకేజ్ కింద భూమి నష్టపోతున్న రైతులుఆందోళనలు చేపట్టిన సమయంలో వారిపై కూడా కేసులు పెట్టారని రాష్ట్ర ముఖ్యమంత్రి నిజామాబాద్ కు వచ్చిన సందర్భంగా కేసులు ఎత్తి వేస్తామని చెప్పారని, అనాడు వారిపై కేసులు ఎత్తివేయాలని వినతి పత్రాన్ని సైతం అందజేశామని, వెంటనే కేసులు ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిజామాబాద్ జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని అన్ని జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు ఉన్నాయని, ఐదున్నర నియోజకవర్గాలున్న మా జిల్లాలో వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని అందుకు 400 ఎకరాల వరకు స్థలాన్ని కేటాయించనున్నామని, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మేరకు ప్రతిపాదనలు రూపొందించాలని కోరారు.

## ఆవిష్కర్త అవార్డు పొందిన రైతుకు ప్రత్యేక అభినందనలు
### ... అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 24 అక్షరం న్యూస్**

ఆవిష్కర్తగా జాతీయస్థాయి సంస్థ నుంచి అవార్డు పొందిన రైతు మల్లారెడ్డి ను లిఅదనపు కలెక్టర్ డి.వేణులి అభినందించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు ఆవిష్కరిత ఎర్రం మల్లారెడ్డిని కలిశారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి డ్రం సీడర్ పద్ధతితో విత్తనాలు జల్లడం, ఇతర ఆధునిక పద్ధతులను పాటించి అత్యధికంగా వారి దిగుబడులు సాధించిన నేపథ్యంలో న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ ఇన్నోవేటర్ ఫార్మర్ గా ఎంపిక చేసి అవార్డు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంబంధిత రైతును అభినందించి, ఆధునిక పద్ధతులను ఇతర రైతుల కూడా పాటించి అధిక దిగబడులు సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత రైతు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి
### – అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 24 అక్షరం న్యూస్**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం గుంపల గ్రామానికి చెందిన ఎం.గట్టయ్య సర్వే నెంబర్ 53/2 లో 8 గుంటలు, సర్వే నెంబర్ 58 సి లో 34 గుంటలు, సర్వే నెంబర్ 58సి/2 లో 6.5 గుంటల భూమి తన తండ్రి నుంచి తన వాటాగా సంక్రమించిందని , ఈ భూమికి తన పేరు మీద పట్టా చేయించి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఓదెల తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. మంథని మండలం లక్కారం గ్రామానికి చెందిన పి.విజయ లక్ష్మి, సి.హెచ్. నాగమణి శుక్రవారం పేట గ్రామ శివారులో ఎకరం మండల భూమి ఉందని , ఆ భూమి జాతీయ రహదారి క్రింద పోతుందని, తమకు పరిహారం రెండవ కిస్తే రాలేదని, పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారి మంథని కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు గోదావరిఖని ప్రాంతానికి చెందిన శేషగిరిరావు తనకు రేషన్ కార్డు క్రింద ఆరు కిలోల బియ్యం వస్తున్నాయని, తనకు అంత్యోదయ కార్డు మార్చగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం నగరం విద్యుత్ నగర్ ప్రాంతానికి చెందిన రుక్సానా ఇందిరమ్మ ఇండ్ల కింద తాను దరఖాస్తు చేసుకున్నానని తన పేరు జాబితాలో రాలేదని తనకు ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మునిసిపల్ కమిషనర్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**ఓదెల/పెద్దపల్లి మార్చి 24 (అక్షరం న్యూస్)**

ఓదెల గ్రామంలో ఇటీవలి కాలంలో అనారోగ్య పరిస్థితుల కారణంగా మృతి చెందిన గోపతి లింగయ్య కుమారులు తిరుపతి, మహేందర్, రమేష్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేసిన మాజీ జెడ్పిటిసి రాములు యాదవ్ ఈ కార్యక్రమంలో ఓదెల బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజ్ రమేష్, ఓదెల మాజీ ఉప సర్పంచ్ తీర్థాల కుమారస్వామి, నాయకులు బోగే సదానందం గోపరపల్లె మాజీ వార్డ్ మెంబర్ నరేష్ యాదవ్, గోపతి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## నయన సేకరణ ధాతకు సేవరత్న అవార్డు



**ఓదెల/పెద్దపల్లి మార్చి 24 (అక్షరం న్యూస్)**

తన ఆలోచన విధానంతో సమాజానికి ఏదో చేయాలనే తపనతో. ఎంతోమంది అందులకు చూపులు కలిగించేందుకు కృషిచేసిన ఓదెల గ్రామానికి చెందినసదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారికి "సేవారత్న"అవార్డును హైదరాబాద్ కు చెందిన సర్వేజనా సుఖినోభవంతు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఈ అవార్డును అందించారు ఈ అవార్డును అందించినందుకుఅభినందనలు తెలిపిన ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు.. గత కొన్ని సంవత్సరాలుగా అవయవ శరీర నేత్రదానాలతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజహితం కోరి పాటుపడుతున్న ఓదెల నివాసి డాక్టర్ మేరుగు భీష్మాచారికి సామాజిక సేవా రంగం లో"సేవారత్న"అవార్డుప్రధానం చేశారు హైదరాబాద్ కు చెందిన "సర్వేజనా సుఖినోభవంతు స్వచ్ఛంద సంస్థ "అధ్యక్షులు కార్యవర్గం. ఈ అవార్డును ఉగాది జాతీయ పురస్కారాలలో భాగంగా 23.3.25 రోజు సాయంత్రం హైదరాబాద్ లోని సుందరయ్య కళానిలయం మెయిన్ హాలులో సాయంత్రం గౌరవ జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య హైకోర్టు రిటైర్డ్ మరియు చైర్ పర్సన్ ( రి)మానవ హక్కుల కమిషన్ హైదరాబాద్ .విశిష్ట అతిథి జి మహేంద్ర కుమార్ రెడ్డి సమాధ్యక్షులు మందడి కృష్ణారెడ్డి దైవజ్ఞ శర్మ చేతులమీదుగా అవార్డు అందించారు.అవార్డు గ్రహీత డాక్టర్ భీష్మాచారి కార్యక్రమంలో పాల్గొన్న బైరి వినోద్ భీమనపల్లి పృథ్వీరాజ్ .మేర్గు దేవకి గార్లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు , ప్రతినిధులు చంద్రమౌళి, ఓదెల టీం సభ్యులు మండల అధ్యక్షులు కొండ్ర వేణు క్యాతం మల్లేశం మెరుగు సారంగం ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు క్యాతం వెంకటేశ్వర్లు అల్లం సతీష్ జి.నవీన్ బి.సంతోష్.మరియు ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ శుభాకాంక్షలు తెలిపారు

## క్షయ వ్యాధిని నిర్మూలించాలి



**ములుగు/వాజీడు వెంకటాపురం/మార్చి 24/అక్షరం న్యూస్:-**

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ మహేందర్ అన్నారు.అంతర్జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సంద ర్భంగా వాజేడు,పేరూరు ఆరోగ్య కేంద్రాల పరిధి లోని వైద్య సిబ్బంది వాజేడు మండల కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ మరియు సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..రెండు వారాలకు మించి దగ్గు,ఛాతిలో నొప్పి,రక్తంతో కూడిన తెమడ,సాయంత్రం సమయంలో జ్వరం రావ డం,రాత్రి వేళలో చెమటలు పట్టడం,బరువు తగ్గడం వంటి లక్షణాలు కలిగి ఉన్నట్లయితే వెంటనే తెమడ పరీక్ష చేయించుకొవాలని సూచించారు.ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీని టీబీ రహిత పంచాయితీగా చేయుటకు ప్రతి ఆశా మరియు ఆరోగ్య కార్య కర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు.వ్యాధు లకు గురయ్యే వర్గం నుంచి నిబద్ధతతో నమూ నాలు సేకరించి,కేసులను గుర్తించి చికిత్స చేసి టీబీ రహిత వాజేడు మండలంగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలన్నారు.వైద్యాధికారులు మధుకర్, యోషిత,గ్యానస, వేణుగోపాలకృష్ణ,కోటి రెడ్డి, నోడల్ పర్సన్ శ్రీను,శేఖర్,తిరుపతి,నాగేంద్ర కుమారి,సత్యనాగవేణి,అనుషా,ఛాయాదేవి, రాజేశ్వరి,కన్యాకుమారి పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికులకు, ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి డిమాండ్..
### – టియుసిఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు.డి. శ్రీనివాసరావు




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 23 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా 12769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 60 వేల మంది కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలుఅన్నిటిని వెంటనే చెల్లించాలని టియుసిఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు.డి. శ్రీనివాసరావు.డిమాండ్ చేశారు.ప్రతి నెల ఒకటో తారీఖున వేతనాలు ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతోఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తూ కొవ్వొత్తిలా కరిగిపోతున్న సిబ్బంది సమస్యలు పట్టవా అని అన్నారు. గ్రీన్ ఛానల్ పేరుతో సిబ్బంది వివరాలన్నీ తీసుకొని నాలుగు నెలలు గడిచిన నేటికీ వారి వేతనాలు అందడం లేదని అన్నారు. పేద దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన కార్మికులు నాలుగు నెలలు జీతాలు లేకుండా ఏమి తిని బతకాలని ఆయన ప్రశ్నించారు. పంచాయతీ కార్మికులు చేసిన శ్రమకు అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు వస్తున్న అందుకు కారకులైన కార్మికుల కడుపులు కాలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మిక వర్గ పోరాటాలతో ప్రశ్నించాలని అన్నారు. తెలంగాణ వార్షిక బడ్జెట్లో గ్రామపంచాయతీలకు అధికంగా నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కారానికి పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ల అమలు వల్ల ఉన్న అన్ని రకాల హక్కులను కోల్పోతున్నారని, ఇది కార్మిక వర్గంపై మోడీ సర్కార్ చేసిన అతి పెద్ద కుట్ర అని అభివర్ణించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాల అమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి
### టీ.జి.ఎ.ఎస్.రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామ్ చందర్ రావు.



**ములుగు/నూగూరు వెంకటాపురం/మార్చి 24/అక్షరం న్యూస్:-**

ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని,ఆక్రమణకు గురైన భూములను స్వాధీన పరుచుకోవాలని తెలం గాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్య క్షులు పూణెం రామచందర్ రావు జిల్లా కలెక్టర్ ను కోరారు.సోమవారం ములుగు జిల్లాలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏజెన్సీ ప్రాంతమైన వెంకటా పురం మండల కేంద్రంలో వెంకటాపురం(జడ్) సర్వేనెం.69,4/1 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ఇరువురు రెవెన్యూ ఉద్యోగులు కబ్జాచేశారన్నారు.వారిపై పలుమార్లు పిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడంలో అధికారుల ఆంతర్యం ఏమిటీ అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు సమగ్రమైన విచారణ జరపాలని వినతి పత్రంలో పేర్కొన్నా మన్నారు.రెవెన్యూ ఉద్యోగి అక్రమ పట్టాలను రద్దు పరచి కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకుని అక్రమ పట్టాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం వెంకటాపురం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు,పూనెం పవన్ కుమార్,పోడెం రాజేష్,కోరం ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపుటంచున ప్రభుత్వ దావఖాన!
### –దారిలో వెళ్లాలంటే వణుకుతున్న గర్భిణీలు!



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 24(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మరియు వృద్ధులకు, గర్భిణీ స్త్రీలకు లోపలికి వెళ్లే బాట యమగండంగా మారింది. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక హంగులతో అన్ని వసతులు కల్పించి ప్రజలకు భరోసా ఇస్తున్నటువంటి హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి లోపలికి వెళ్లే బాటలోనే ప్రమాదం పొంచి ఉంది. ఎంతోమంది ప్రమాదం బారిన పడిన గాని అక్కడున్న కాంట్రాక్టర్లు గానీ, ఆస్పత్రి యజమాన్యం గాని పట్టించుకోవడం లేదు. ఈ మధ్యకాలంలో వృద్ధులు,గర్భిణీ స్త్రీలు అండర్ రీలింగ్ పై నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో కాళ్ళు అందులో ఇరుక్కుపోయి నానా అవస్థలు పడ్డారు. రాత్రుల్లో అయితే యిక చెప్పనక్కర్లేదు. పూర్తిగా ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా? దీనిపై అధికారులు స్పందిస్తారా లేక మాకెందుకులే అని వదిలేస్తారా? చూడాలి.

## రైతులు ఎవ్వరు అధైర్య పడవద్దు
### మాజీ జెడ్పిటిసి గంట రాములు

**ఓదెల/పెద్దపల్లి మార్చి 24(అక్షరం న్యూస్)**



ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో ఆకాల వర్షాల కు నష్టపోయిన పంటలను మరియు స్థానిక నాయకులతో, కలిసిపరిశీలి ంచిన ఓదెల తాజా మాజీ జడ్పీటీసీ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గంట రాములు యాదవ్ ఈ సందర్భంగా గంట రాములు యాదవ్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్ణ దేవుడి రూపంలో మొత్తం నష్టం జరిగిందని విపరీతమైనటువంటి వడగళ్ల వానతో పంట చేతికి వచ్చే సమయంలో తీవ్ర నష్టం చేసిందనిఅకాల వడగళ్ల వానకు మరియు వివిధ గ్రామాలలో, వరి, మొక్కజొన్న పంటకు నష్టం భారీగా జరిగిందని రైతుకు కన్నీరు తప్ప ఏం మిగలలేదని తక్షణమే పంట పొలాలతో పాటు మొక్కజొన్నను నష్టాన్ని అంచనా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ తరుణంలో జిల్లా కలెక్టర్ తో తన చేరవాణితో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేయాలి కోరారు రైతులు అధైర్య పడద్దని తప్పకుండా నష్టపరిహారం అందించే విధంగా నా వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారుఈ కార్యక్రమంలో రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండి
### అక్రమ ప్లాట్లను క్రమబద్ధీకరించండి. మార్చి 31 వరకు అవకాశం.25% రాయితీ పొందండి.
### మున్సిపల్ కమిషనర్ టి మల్లికార్జున్.



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 24(అక్షరం న్యూస్ )**

అక్రమ లేఅవుట్ లో ప్లాటు కొనుగోలు చేసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం లేఅవుట్ రెగ్యులేషన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) ద్వారా 25% రాయితీ కల్పిస్తూ ప్లాట్లు క్రమబద్ధీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సువర్ణ అవకాశాన్ని కల్పించినట్లు స్థానిక హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టీ. మల్లికార్జున్ తెలిపారు. గత 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ కోసం వెయ్యి రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 31వ తేది లోగా పూర్తి అమౌంట్ చెల్లించి తమ ప్లాటును క్రమబద్ధీకరించుకొని 25% రాయితీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

# ఘనంగా జరిగిన ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమం ద్వితీయ వార్షికోత్సవం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వీర్లపల్లె లో ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమం ద్వితీయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ ఆవరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యేలు సోమవరపు సత్యనారాయణ కోరికంటి చందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమ నిర్వహణకు అభినందించారు గత రెండు సంవత్సరాల నుండి 25 మంది వయోవృద్ధులను చేరదీసి వారికి సకాల సౌకర్యాలు అందిస్తూ సమయానికి భోజన సౌకర్యం మరియు వైద్య సౌకర్యం కల్పించడం అభినందనీయమని అన్నారు ఈ రోజుల్లో ఒక కుటుంబ పోషణ గడవడమే కష్టమైన ఈ రోజుల్లో ఈ వృద్ధుల ఆశ్రమం నిర్వహిస్తున్న అధ్యక్షులు పిటి స్వామి గారిని మరియు వారి బృందాన్ని అభినందించారు రాబోవు రోజుల్లో ఇలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము ముందు ఉంటామని తెలిపారు ఆశ్రమం అధ్యక్షులు పిటి స్వామి మాట్లాడుతూ రెండు వార్షికోత్సవం విజయవంతం చేసుకుని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెద్దపెల్లి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, సానా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి సాదుల వెంకటేశ్వర్లు, కుసుమ ప్రమీలాదేవి, మురలీధర్ రావు, మురలీధర్ శాస్త్రి, ఈసంపల్లి వెంకన్న, సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి, మ్యాజిక్ రాజా, కళాకారులు కవ్వంపల్లి స్వామి, దయా నర్సింగ్, జనగామ రాజనర్సు, సీనియర్ సిటిజన్ నాయకులు కే సత్యనారాయణ రెడ్డి, జైహింద్, వెంకటేశ్వం రావు, మోహన్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉగాది పురస్కారం అందుకున్న మ్యాజిక్ హరి



**జ్యోతి నగర్ ఎన్ టిటిసి మార్చి 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

స్థానిక ప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ హరి ఉగాది పురస్కారం అందుకున్నారు. విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది-ఉగాదిని పురస్కరించుకొని బిట్ బిట్ డాన్స్ అకాడమీ, దేవ కళాబృందం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాల కార్యక్రమంలో స్థానిక ప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ హరికి ఉత్తమ మెజీషియన్ ఉగాది పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. దాదాపు 40 సంవత్సరాలుగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోనేకాక పలు రాష్ట్రాలలో తన ఇంద్రజాల ప్రదర్శనలతో అలరించినందుకుగాను హరికి ఈ పురస్కారం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్, కొమ్మ కుమార్ యాదవ్, సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్, కార్యక్రమ నిర్వాహకులు తుమ్మల విజయ్, పులిపాక దేవేందర్, వీర్ల ప్రశాంత్, దాసరి రామస్వామి, జబర్దస్త్ ఫేమ్ వర్షిణి, యూ ట్యూబ్ నటి సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు, మెజీషియన్ శశి ఇంద్రజాలం ఆకట్టుకుంది. కాగా హరి పురస్కారం అందుకోవడం పట్ల రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, నియర్ అండ్ డియర్, గోదావరి సరిగమలు సంస్థల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఎన్టిపిసి సంస్థ రోహిణి ఫౌండేషన్, అంతర్గాం ఎస్సై వెంకట్ సంయుక్తంగా హెల్త్ క్యాంపు నిర్వహణ





**జ్యోతి నగర్ ఎన్ టి బి సి మార్చ్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామం లో ఉగాది సుధాకర్ పర్యవేక్షణలో సోమవారం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సహకారంతో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల సంక్షేమం కోసం ఎన్టిపిసి యాజమాన్యం, అంతర్గం మండల పోలీసు శాఖ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట్ సార్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక వైద్య బృందం గ్రామ ప్రజలకు పలు వైద్య పరీక్షలు చేసి ఉచిత మెడిసిన్ అందజేయడం జరిగినది. వైద్య పరీక్షలో పాల్గొన్న గ్రామ ప్రజలంతా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సహకారం పట్ల ఎన్టిపిసి యాజమాన్య సంస్థ పోలీసు శాఖ ఎస్సై వెంకట్ సార్ ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపు ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉన్నదని మా ప్రజలందరి పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని హర్షం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమం లో కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్, గ్రామ అధ్యక్షులు మర్రి రాజ్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంతెన మహేందర్ మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్,మారాపెల్లి నరసింహారెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ పవన్,సామల శ్రీనివాస్, గెల్లు కుమార్,కొల్లూరి సత్యనారాయణ, అడ్లూరి బాణయ్య, సున్నం కనుకయ్య,ఐలవేణి భీమయ్య,మెరుగు రవి,సామల రాయమల్లు,పూదరి స్వామి, రాయిల్ల శ్రీనివాస్,జిట్టావేణి కుమార్,ఐలవేణి సంతు,రాయిల్ల లక్ష్మణ్,ఉప్పులేటి సాయి, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కుందనపల్లి కస్తూరి బా పాఠశాలలో బాలికలకు షీ టీమ్ పై అవగాహన



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం సి.పి ఆదేశాల మేరకు, కుందనపల్లి లోని కేజీబీవీ స్కూల్ లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత, సురేష్, భరోసా టీమ్ మరియు %టూ% మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్నమనోహర్...

**ఉత్తమ నోడల్ ఆఫీసర్గా కే పెద్ద పుల్లయ్య... ఉత్తమ ఆశా కార్యకర్తగా జై శాంతమ్మ..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 23 (అక్షరంన్యూస్)**

ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ఖమ్మం క్షయ నివారణ కేంద్రం వద్ద జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్ మరియు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుబ్బారావు అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశంలో క్షయ నివారణ కార్యక్రమంలో విశేష సేవలు చేసిన సిబ్బందికి సర్టిఫికెట్లు అందజేశారు. కల్లూరు డివిజన్ నుండి ఉత్తమ వైద్యాధి కారిగా డాక్టర్ ఐ. రత్నమనోహర్ ఉత్తమ నోడల్ ఆఫీసర్గా కే పెద్ద పుల్లయ్య ఉత్తమ ఆశా కార్యకర్తగా జై శాంతమ్మ తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి, శ్రీమతి నాగమణి ఉత్తమ ఏఎన్ఎం గా లంకా సాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అవార్డులు సర్టిఫికెట్లు పొందడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన సిబ్బందిని ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సీతారాం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్ మరియు వైద్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు. జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారిని మాట్లాడుతూ టీబీ వ్యాధి అనేది పూర్తిగా నయం అయ్యే వ్యాధి .వైద్యుల సూచించిన ప్రకారం క్రమం తప్పకుండా మందులు వాడినట్లయితే ఈ క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలియజేశారు. మనం క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చుఈ కార్యక్రమంలో ఖమ్మం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, కళాశాల సూపరిన్టెంట్ కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారిని ఆశాలత తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి పర్యటనను జయప్రదం చేయండి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సీపీఎం రామగుండం కార్పొరేషన్లో డివిజన్ లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే చేయడం .రోడ్లు డ్రైనేజీ నిర్మించాలని,త్రాగు నీటి సమస్య పరిష్కరించాలని,అలాగే ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇంటి నంబర్లూ ,ఇవ్వాలని ఈనెల 25న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించాలని సీపీఎం జిల్లా కమిటీ నిర్ణయించింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి హాజరవుతారు. ఉదయం 10.30కు వారికి ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్లో స్వాగతం పలికి బైక్ ర్యాలీ తో గోదావరిఖని వరకు వెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాము. కృతజ్ఞతలతో. ఎం.రామాచారి,. న, ఎన్. శంకర్ ,ఎన్ బిక్షపతి,,జి.లక్ష్మారెడ్డి, పి నాగ లక్ష్మి,కాదాసి మల్లేష్, తుంగ పిండి మల్లేష్, తదితరులు పిలుపునిచ్చారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు చేయాల్సిన తక్షణ అవసరం ఉంది..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 23 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలో తల్లాడ గోపాలపేట కుర్నవల్లి గ్రామాల్లో భగత్ సింగ్ 94 వ వర్ధంతి సభలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు డివిజన్ నాయకులు నల్లమోతు మోహన్ రావు పాల్గొని మాట్లాడారు నాడు స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన యువకిశోరం సర్దార్ భగత్ సింగ్ సుక్ దేవ్ రాజ్ గురు ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసిందని అన్నారు వారి ప్రాణ త్యాగాల ఫలితంగా అనేకమంది యువకులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని మనకు స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టారని నేడు ఆ స్వాతంత్రం కొంతమంది పెట్టుబడిదారులు మతోన్మాదులు చేతుల్లో భారతదేశం మగ్గిపోతుందని దాన్ని కాపాడుకోవడం కోసం యువకులందరూ భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు చేయాల్సిన తక్షణ అవసరం ఉందనిఅన్నారు. వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కాగడాల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో పులి కృష్ణయ్య కళ్యాణపు కృష్ణయ్య సేలం పక్కీరమ్మ చల్లా నాగేశ్వరరావు మేడి బలరాం పేరసాని వెంకటయ్య సుంకర కృష్ణయ్య పారసాని రాజేశ్వరరావు కొమ్మూరి గోపాలరావు కూచిపూడి రమేష్ కట్టా దర్గయ్య ఐలూరి రామిరెడ్డి, ఐలూరి సత్యనారాయణరెడ్డి, ఐలూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొప్పుల పరామర్శ



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగ రమేష్ తల్లి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాంచరణ్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బిడారి తిరుపతి, జూపాక కుమార్, పెద్దూరి భరత్, గుండ జగదీష్, రంగు తిరుపతి, సింహాచలం జగన్, మాజీ సర్పంచ్ మారం జలెంధర్, మాజీ ఎంపిటిసి గాజుల మల్లేశం, చుంచు మల్లేశం, మెరుగు జానీ, సనీల్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.



- కనుసుబండ గుట్ట నుండి బుధవారం నాగదేవత జనంలోకి రాక...
- గురువారం నిండు జాతర..
- రాత్రి ఒంటిగంట నుండి నాగదేవత నిప్పుల గుండంలో నడక...
- శుక్రవారం ముక్కుల చెల్లింపులు, శనివారం వనంలోకి తిరుగు ప్రయాణం...

# నాగులమ్మ సరళమ్మ జాతర మహెూత్సవం.....

**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, మార్చి 24(అక్షరం న్యూస్):** పినపాక మండలం జానంపేట సమీపంలో వెలసిన ఆ ఆదిపరాశక్తి అయిన అమ్మవారు శ్రీ నాగులమ్మ సార్లమ్మ జాతర ఐదు రోజులపాటు ఘనంగా జరుగుతుంది. మహా తల్లులైన అమ్మవారు శ్రీ నాగులమ్మ సార్లమ్మను దర్శించుకొనుటకు వేలాది సంఖ్యలో భక్తులు జానంపేట చేరుకుంటారు. అంగరంగ వైభవంగా జరుగు ఈ జాతర మహెూత్సవాన్ని నాగదేవతా భక్త బృందం జానంపేట వారిచే కామిశెట్టి జనార్దన్ ఆధ్వర్యంలో ఎంత వైభవంగా నిర్వహించబడును. జాతర ప్రారంభం 25 .3 .2025 మంగళవారం ఉదయం 8: 35 నిమిషములకు శ్రీ నాగులమ్మ దేవాలయంలో గణపతి పూజ పుణ్యహవాచనం మండపారాధన గోపూజ అమ్మవారికి అభిషేకాలు లక్ష్మీ గణపతి అగ్ని ప్రతిష్ట అధిష్టాన దేవతల హెూమాలు తీర్థ గోష్ఠ ప్రసాద వితరణ గుడి మేలుకొలుపు రాత్రి నాలుగు గంటల 45 నిమిషములకు జరుగును. బుధవారం మండపారాధన గోపూజ అభిషేకాలు హెూమాలు 10:40 నిమిషములకు పూర్ణాహుతి తీర్థ గోష్టి ప్రసాద వితరణ జరుగును. సాయంత్రం 6:45 నిమిషాలకు నాగదేవత కనుసుబండ గుట్ట నుండి వనదేవత గుడికి వచ్చును.

**నిండు జాతర....**

గురువారం మధ్యాహ్నం 1:45 నిమిషములకు గుట్ట నుండి వనదేవత గుడికి వచ్చును సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాలకు శ్రీ నాగదేవత గోదావరి పుణ్య నది గంగ స్థానమునకు వెళ్లి రాత్రి 11:30 కు తిరిగి వచ్చును శ్రీ నాగ దేవత కళ్యాణం రాత్రి ఒంటిగంట నుండి మూడు గంటల వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది.



కళ్యాణము సందర్భంగా ఒంటి గంట నుండి మూడు గంటల వరకు అమ్మవారు అగ్నిగుండములలో నడిచెదను. శుక్రవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మొక్కుబడుల చెల్లింపులు జరుగుతాయి. సాక్షాత్తు ఆదిపరాశక్తులైన అమ్మవారు నాగదేవత, సార్లమ్మ లను దర్శించుకునీ ముక్కులు చెల్లించు భక్తులకు సరస్వతి లక్ష్మీపార్వతి పంచాక్షరి అయిన భవాని నాగదేవత సార్లమ్మను దర్శించు వారికి కోరిన కోరికలు సంతాన ప్రాప్తి, సర్వరోగ నివారిణి, దారిద్య నిర్మూలన సర్వసాధనమును సదా విజయమును సర్వజ్ఞాన ప్రయత్నమును,సర్వ విద్య ప్రాప్తియూ కలుగును తలచిన పనులు దేవతను తలుచుకున్న వారికి నెరవేరును. 29. 3. 2025న సాయంత్రం నాలుగు గంటల నుండి శ్రీ నాగదేవత గుడి నుండి వనంలోకి వెళ్ళును. అంగరంగ వైభవంగా ఈ మహా జాతర మహెూత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహెూత్స వంలో కనులారా చూసినవారికి పుణ్య ప్రాప్తి కలుగుతుంది.

# రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పంటల మార్పిడి విధానం అమలుపై రైతులు దృష్టి సారించాలి..**

**రైతులలో నమ్మకం కలిగించేలా వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేయాలి..**

**మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా సంఘం సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**







**ఖమ్మం 0స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 23 (అక్షరంన్యూస్)** రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్, వైరా కృషి విజ్ఞాన్ కేంద్రంలో నిర్వహించిన మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా సంఘం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 1950 తరువాత దేశంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆహార సంక్షోభ ప్రమాదం వచ్చినప్పుడు ఆధునిక పద్ధతులలో వ్యవసాయంపై దృష్టి సారించి, హరిత విప్లవం లక్ష్యంగా కృషిచేసి ప్రస్తుతం దేశ అవసరాలకు మించి పండించే స్థాయికి చేరుకున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గత 15 నుంచి 20 సంవత్సరాలుగా రైతుల ఆదాయం తగ్గుతుందని అన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా కూడా రైతులు నష్టపోతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతులు ఏ పంట పండించాలనే అంశంపై విస్తృతంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. వరిపై రైతులు అధికంగా ఆధారపడటం మంచిది కాదని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని, వారికి ప్రత్యామ్నాయ పంటలపై అవసరమైన సహాయ, సహకారాలు, మార్కెటింగ్ అవకాశాలు చూపకపోవడం వల్ల వరి పంట విస్తీర్ణం విపరీతంగా పెరుగుతుందని అన్నారు. గతంలో సంవత్సరానికి 40 వేలు ఎకరానికి వరిపై వచ్చేదని, ప్రస్తుతం 20 వేల రూపాయల లాభం రాకపోయినా అదే పంటను కొనసాగిస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రాగన్ ఫ్రూట్ వంటి ఇతర లాభసాటి పంటల సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని అన్నారు. రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది రెగ్యులర్ గా ఇంటరాక్ట్ అవుతూ ప్రత్యామ్నాయ పంటలపై సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. రైతుల దృష్టి కోణంలో పరిశోధనలు జరగాలని కలెక్టర్ తెలిపారు. నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.



ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించి నమ్మకం కలిగించాలని అన్నారు. ల్యాబ్ టు ల్యాండ్ విధానం అమలుపై దృష్టి సారించాలని అన్నారు.మన రాష్ట్రంలో ప్రభుత్వాలు రైతులకు ఆధునిక సాగు పద్ధతులు అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించిందని, రైతు వేదికల నిర్మాణం, రైతు నేస్తం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతు నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ముందుండి సాగు పద్ధతులపై మార్పు తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామం, మండలం, డివిజన్, జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, మండల స్థాయిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ ఆధ్వర్యంలో 7 శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. నీటి పారుదల, విద్యుత్తు, రెవిన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని అన్నారు. సమన్వయంతో పనిచేయడం వల్ల ఖమ్మం జిల్లాలో ఎకరం పంట కూడా ఎండిపోకుండా ఉందని అన్నారు. రైతులకు క్షేత్ర స్థాయిలో సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా మనమందరం పని చేయాలని అన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న చట్టాలు, వ్యవస్థ నుంచే మంచి మార్పు తీసుకుని రావచ్చని అన్నారు. యువత వ్యవసాయ రంగంలోకి రావడం లేదని, భవిష్యత్తులో దేశ ఆహార భద్రత మరోసారి ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ ఎం యాదాద్రి, వరంగల్ ఆర్. ఏ.ఆర్.ఎస్. అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఆర్.ఉమా రెడ్డి, డిడిఏ సింగా రెడ్డి, ఆర్.ఈ. ఏ.సి. మెంబర్ టి. రాణాప్రతాప్, సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మం వ్యవసాయ అధికారులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీర్జాపూర్ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మనగా రామ్ పటేల్



**మద్నూర్ / మార్చ్ 24 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )** కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు ప్రసిద్ధిగాంచిన సలాబాత్ పూర్ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమోదించబడింది. పెద్ద శక్కార్గ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు రామ్ పటేల్ కు చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది. మీర్జాపూర్ ఆలయం మూడు రాష్ట్రాలు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు గ్రామంలో ఉండటం తో మీర్జాపూర్ ఆలయానికి ఆయా రాష్ట్రల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి దైవ దర్శనం చేస్కోవడం జరుగుతుంది. అలాంటి ప్రసిద్ధమైన ఆలయ పాలక కమిటీ చైర్మన్ సభ్యులను ఎన్నుకోవడం తో ఉమ్మడి మండలాల వాసులు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. ఆలయ కమిటీ చైర్మన్ గా రామ్ పటేల్ ఎన్నిక కావడం తో బందు మిత్రులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.ఆలయ చైర్మన్ రామ్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దు ప్రసిద్ధమైన ఆలయ కమిటీ అభివృద్ధి జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు సహకారం తో ఆలయ అభివృద్ధి కి కృషి చేసి భక్తులకు అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మీర్జాపూర్ ఆలయ పాలక కమిటీ సభ్యుల వర్గం ఈ విధంగా ఉన్నది. 1 రామ్ పటేల్ - ఆలయ కమిటీ చైర్మన్, 2) ఉష్కల్వార్ శ్రీనివాస్ - ఆలయ కమిటీ సభ్యుడు. 3) తోటవార్ నాగనాథ్ - సభ్యుడు, 4) ఇంగులే కుషాల్ రావు - సభ్యుడు , 5) పండరి పటేల్ - సభ్యుడు, 6) కాకాని కైలాష్ - సభ్యుడు, 7) సత్యనారాయణ - సభ్యుడు, 8) లక్ష్మి బాయి ను నియమించడం జరిగింది.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న..

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,

## - డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23( అక్షరంన్యూస్)** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పశువుల సంత ఎదురుగా శ్రీ విజయదుర్గా ఫిల్లింగ్ స్టేషన్ వారి నూతన పెట్రోల్ బంక్ ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభిం చారు. పెట్రోల్ బంక్ నిర్వాహ కులు ధరావత్ బాలు, ధరావత్ హరిత కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొండాయి గూడెం పిఎసిఎస్ చైర్మన్ ధనియా కుల హనుమంతరావు తండ్రిగారైన ధనియాకుల వీరయ్య గారి దశదిన కర్మ కార్యక్రమాల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, బానోత్ నరసింహ నాయక్, బానోత్ కస్తూరిబాయి మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, సామినేని మోహన్ రావు బాదావత్ నాగరాజు బత్తుల వీరబాబు, చల్ల మల్లయ్య బండి ఉపేందర్ మొగిలి శ్రీను చిట్టిబాబు, పాటిబండ ప్రసాదు చింటూ దండగల దేవేంద్ర, కొమ్మి నేని శ్రీను, కొమ్మినేని అప్పారావు, దొడ్డ ఏసు మరియు తదితరులు పాల్గొన్నారు.



# యువత క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడువ్యసనాలు దూరం..

## రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 24 (అక్షరంన్యూస్)** యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలనీ, తద్వారా చెడువ్యసనాలకు దూరం కావాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మండలం పరిధిలోని మదంతెలబోర - గంగాదేవిగుప్ప లో యూత్ ఆధ్వర్యంలో 5 మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. సోమవారం టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు కొత్వాల బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నేటి యువత చెడువ్యసనాలకు లోనై, తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారనీ, కుటుంబాలు వీడిన పడుతున్నాయని అన్నారు. వారు క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడువ్యసనాలు దూరం అవుతారన్నారు. క్రీడలు యువతకు ఎంతో స్ఫూర్తినిస్తాయనీ, ఆరోగ్యవంతమైన క్రీడలు నేటి యువతకు ఎంతో అవసరం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, ఆర్ టి ఏ మెంబెర్ బాదార్ల జోషి, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, పైడిపల్లి మహేష్, బోధా శ్రీలతా రెడ్డి, పలిబోయిన నాగరాజు, కోండ్రు ప్రసాద్, ఉండేటి శాంతివర్ధన్, వెంకట్, బానోత్ బాలాజీ, అరుణా రెడ్డి, మదార్, బోధా నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






హెల్త్ కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించిన.. టియుడబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు ప్రత్యేక క్యాంపు ...

# ప్రతి జర్నలిస్టు కుటుంబం హెల్త్ కార్డులు పొందాలి..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 24 (అక్షరంన్యూస్)** ప్రతి జర్నలిస్టు కుటుంబం తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి.జె.ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు కొనసాగనున్న జర్నలిస్టుల హెల్త్ కార్డు జారీ ప్రక్రియ క్యాంప్ కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... కంటికి నిద్ర లేకుండా రాత్రింబవళ్లు విధి నిర్వహణలో ఉంటూ, ఊరుకుల పరుకుల జీవితంలో ఉంటున్న జర్నలిస్టులు తప్పకుండా హెల్త్ కార్డు కలిగి ఉండాలని సూచించారు.ఎవరో వస్తారు.. మరెవరో ఆదుకుంటారో ఆదుకుంటారని వారికోసం ఎదురు చూస్తే ప్రయోజనం ఉండదని, మనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఐదు లక్షలు విలువైన వైద్యాన్ని ఉచితంగా ఈ కార్డు ద్వారా పొందవచ్చని, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు రోజులపాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం హెల్త్ కార్డుల జారీ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సెంటర్ వద్ద ఆధార్ కార్డు నెంబర్, దానికి అనుసంధానం అయి ఉన్న ఫోన్ నెంబర్ ఓటిపి చెప్పి వెంటనే హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల సంక్షేమం వారి శ్రేయసే ముఖ్యమని అటువంటి కార్యక్రమాలను తమ టీజేఎఫ్ యూనియన్ నిరంతరం ముందు ఉండి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టివిస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కీ గోపి, యూనియన్ నాయకులు అంతోటి శ్రీనివాస్, కె. గోవింద్, ఉల్లోజి రమేష్, రోషి రెడ్డి, ఎస్ డి న్యూస్ యాదగిరి, పిసి డబ్ల్యు నరేష్, జీకే న్యూస్ నరేష్, కంప్యూటర్ టెక్నికల్ ఇంచార్జ్ వెంకట్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో మౌలిక వసతులకు

# స్వచ్ఛందంగా ముందుకు రావాలి..

### రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

### జగన్నాధపురం హైస్కూల్ కు లైబ్రరీ పుస్తకాల అందజేత..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 24 (అక్షరంన్యూస్)**
పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎన్ ఆర్ ఐ వాసవి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కు చెందిన (పుస్తక మిత్ర) వారి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయురాలు దుర్గా శైలజ విజ్ఞప్తి మేరకు 40 వేల రూపాయల విలువ గల పుస్తకాలను రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు చేతుల మీదగా పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజలు ముందుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం బాల్య, ఉపాధ్యాయులు భవాని దేవి, పాపారావు, మాధవి, మని, కావూరి శ్రీనివాసరావు, దుర్గా శైలజ, వెంకటరెడ్డి, వెబ్కాతమ్మ, అరుణ, రాణి వేదకుమారి, సత్యవతి, గంగ, మాజీ జెడ్పీ టిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, గ్రామ పెద్దలు కోండం పుల్లయ్య, బండపల్లి వెంకటరమణ, బాదార్ల జోషి, బానోత్ బాలాజీ, , తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు

# కార్పోరేటర్ కన్నం వైష్ణవి పంపిణీ...



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 24 (అక్షరంన్యూస్)**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 46వ డివిజన్ పరిధిలోని సారధి నగర్ లోసీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులైన మన్నే సంగమ్మ మరియు దాసరి పద్మ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక కార్పోరేటర్ కన్నం వైష్ణవి స్వయంగా లబ్ధిదారులు వారి ఇంటికి వెళ్లి చెక్కులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులను మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ రజ్జి, నగర ఓబిసి ఛైర్మన్ బాణాల లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, దేవర వెంకన్న, శనిగరం ఉప్పలయ్య, కాటం యాదయ్య, మన్నె నరేష్, గోనెల రవిశంకర్, మన్నే హరికృష్ణ, దయ్యాల నాగేశ్వరరావు, జెట్ట కృష్ణయ్య, తుపాకుల మధు, సెల్వం జ్ఞానేశ్వర్, ఎమ్మె రామకృష్ణ, రేగు రవీందర్, పర్సగాని మహేష్, తదితరులు పాల్గొన్నారు..

## చిన్న బోనాల పెద్ద చెరువు లో పూడిక తీసి

# మరమ్మతులు చేపట్టాలి

### -పూడిక తీసిన మట్టిని పొలంలో పోసుకోవడానికి రైతులకు అనుమతి ఇవ్వాలి

### -కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజు గౌడ్



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మార్చ్ 25 (అక్షరం న్యూస్)**
సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పదో వార్డు చిన్న బోనాల గ్రామంలో పెద్ద చెరువుకు మరమ్మతులు చేపట్టి పూడికే తీయాలని మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజ్ గౌడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజావాణిలో కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ చిన్న బోనాల గ్రామంలో ఉన్నటువంటి పెద్ద చెరువు కు మరమ్మత్తు మరియు పూడిక తీయాలని అన్నారు. చిన్న బోనాల గ్రామం సిరిసిల్లలో విలీనం తర్వాత ఉపాధి హామీ పని లేకపోవడం వల్ల చెరువు మొత్తం పూటిక మట్టితో నిండిపోయిందని ఇందువల్ల చెరువులో నీటి సామర్థ్యం తగ్గిపోయి భూగర్భ జలాలు అడుగంటి ప్రతి సంవత్సరం గ్రామంలో కొన్ని వందల ఎకరాలు ఎండిపోయాయని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆ యొక్క చెరువును మూడు మీటర్ల లోతు పూడిక తీసి అట్టి సారవంతమైన మట్టిని వ్యవసాయ పొలంలో పోసుకోవడానికి రైతులకు అనుమతి ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం లో పేర్కొన్నారు. అదేవిధంగా మా గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రానికి సరైన స్థలం లేనందున సిరిసిల్ల రెండో బైపాస్ ను వాడుకోవడం జరిగిందని దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయని అన్నారు. ఐకెపి స్థలం కొరకు మా గ్రామంలో ఉన్నటువంటి 164 సర్వే నెంబర్ లో గల కెనాల్ వద్దఉన్న గవర్నమెంట్ భూమిని కేటాయించవలసిందిగా పై అధికారులను కోరగా కొద్దిరోజుల క్రితం సిరిసిల్ల తహసిల్దార్ వచ్చి స్థల పరిశీలన చేసి, స్థలం కేటాయించడం జరిగిందని అన్నారు. ఇట్టి స్థలాన్ని చదును చేసి వడ్ల కొనుగోలు కేంద్రానికి ఉపయోగకరంగా చేయవలసిందిగా కలెక్టర్ కి వినతి పత్రంలో పేర్కొనడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ రైతులు బైకని వేణుగోపాల్, మాదుదుల సురేష్, గోస్కుల మహేందర్, చల్ల రాజు, గోస్కుల పరుశురాములు,బానోతు నరేష్ బానోత్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత, సోదర భావానికి నిదర్శనం రంజాన్

### - ఏక్ మినార్ మజీద్ లో మగ్రిబ్ నమాజ్‌లో పాల్గొన్న కలెక్టర్






**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) మార్చి 24:**
ఐక్యత, సోదర భావానికి ప్రతీక రంజాన్ మాసం అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు,జిల్లా కేం ద్రంలోని గిర్నిగడ్డ ఏక్ మినార్ చౌరస్తా వద్ద ముస్లిం డెవెల ప్మెంట్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ జమాల్ షరీఫ్ తో పాటు సౌదీ అరేబి యాలో ఉన్న అతడి కుమారులు రజా అహ్నాన్, రఫీ మతీన్, అబ్దు ల్ మన్నన్ రజీల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వ హించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మసీద్ 'మగ్రిబ్ నమాజ్' చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భిన్న సంస్కృతి, సంప్రదాయాలకు భారతదేశం నిలయమని తెలిపా రు. ఒకరిపట్ల మరొకరికి ప్రేమ, సోదరభావం కలిగి స్తాయని పేర్కొన్నారు. ప్రతి ముస్లిం పేదలకు దానధర్మాలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ హఫీజ్ ఖాస్మి, కాంగ్రెస్ నాయకుడు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, బాబు, వెంకట్, మౌలానా అన్సర్, ఫసి ఉల్ ఇస్లాం, సతీశ్, అన్వర్, సమద్, ఖాజా ముజాహిదుద్దీన్, అంకుషావలి, అఫ్జల్, తాహ్సీన్, జాకీ, ఇర్షాద్, అఫ్సర్, బాబా, నహీద్, గాలిబ్, సలీం, రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

## రోజంతా కాఫీ తాగితే గుండెకు ముప్పు..? శాస్త్రవేత్తలు ఏం చెబుతున్నారో తెలుసా..?



కాఫీ ప్రియులందరికీ ఇది నిజంగా మంచి వార్త. తాజాగా జరిగిన పరిశోధనల్లో కాఫీ తాగడం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా పనిచేస్తుందని అలాగే దీర్ఘకాల జీవనాన్ని ప్రోత్సహించడంలో దోహదపడుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే ఎంత కాఫీ తాగుతున్నామనే విషయం కన్నా దాన్ని ఎప్పుడు తాగుతున్నామనే అంశం మరింత ప్రాధాన్యతను కలిగి ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం కాఫీ తాగే అలవాటు ఉన్నవారికి గుండెజబ్బులతో మరణించే ముప్పు తక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. ఉదయాన్నే కాఫీ తీసుకునేవారికి మాత్రమే గుండె సంబంధిత వ్యాధుల ముప్పు 31 శాతం వరకు తగ్గిందని పరిశోధకులు చెబుతున్నారు. అయితే రోజంతా అనేకసార్లు కాఫీ తాగేవారిలో ఇటువంటి ప్రయోజనాలు కనిపించలేదని అధ్యయనం స్పష్టం చేసింది. యూఎస్ నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సర్వే ద్వారా దాదాపు పదేళ్ల పాటు 40,725 మంది ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. వారి ఆహారపు అలవాట్లను విశ్లేషించి కాఫీ తాగడం ఆరోగ్యంపై చూపే ప్రభావాన్ని అంచనా వేశారు. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు, రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్యలతో పాటు మరణానికి దారితీసే ఇతర కారణాలను పరిశీలించారు. అధ్యయనంలో మధ్యాహ్నం లేదా సాయంత్రం కాఫీ తీసుకోవడం జీవ గడియారాన్ని (సర్కేడియన్ రిథమ్) భంగం చేసే అవకాశముందని.. దీనివల్ల మెలటోనిన్ వంటి హార్మోన్ల స్థాయిలు మారిపోతాయని వెల్లడించారు. ఇది రక్తపోటును పెంచడం, గుండె సంబంధిత సమస్యలు, శరీరంలో వాపు ఏర్పడేలా చేయడం వంటి ప్రతికూల ప్రభావాలను కలిగించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.కాబట్టి కాఫీ తాగే అలవాటు ఉన్నవారు దాన్ని ఉదయాన్నే తీసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. రోజంతా అనేకసార్లు కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదని చెప్పలేమని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆరోగ్య ప్రయోజనాలను పొందాలంటే, కాఫీని మితంగా తీసుకోవడం, ముఖ్యంగా ఉదయం పూటే తాగే అలవాటు చేసుకోవడం ఉత్తమమని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

# గుండెపోటుకు దివ్యౌషధం ఈ చిన్ని విత్తనాలు..!



ఈ విత్తనాలను సలాడ్లు, జ్యూస్‌లపై చల్లుకుని కూడా తింటారు.. దీన్ని నీటిలో నానబెట్టి తాగడం చాలా మంచిది. జనపనార గింజలు తినడం వల్ల కడుపు సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. అదేవిధంగా, ఇది ప్రాణాంతక గుండె సమస్యలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. డ్రైఫ్రూట్స్ అంటే బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్ష, పిస్తాపప్పులు మాత్రమే అని అనుకుంటే పొరపాటే కానీ కాలం గడిచేకొద్దీ, అనేక కొత్త రకాల డ్రై ఫ్రూట్స్, నట్స్ మార్కెట్లో అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పుడు, మరో కొత్త రకం విత్తనం ఆ జాబితాలో చేరింది. అవి జనపనార విత్తనాలు. జనపనార గింజల్లో ఫైబర్, ప్రోటీన్, ఒమేగా 3, ఒమేగా 6 కొవ్వు ఆమ్లాలు, పొటాషియం, భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం, సల్ఫర్, ఇనుము, జింక్, సోడియం, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ విత్తనాలను సలాడ్లు, జ్యూస్‌లపై చల్లుకుని కూడా తింటారు.. దీన్ని నీటిలో నానబెట్టి తాగడం చాలా మంచిది. జనపనార గింజలు తినడం వల్ల కడుపు సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. అదేవిధంగా, ఇది ప్రాణాంతక గుండె సమస్యలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.రోగనిరోధక శక్తి బలంగా ఉంటే, సీజనల్ వ్యాధులు దాడి చేయవు. ఈ విత్తనాలను తినడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా జనపనార గింజలు తినడం వల్ల కీళ్ల నొప్పులను నివారించవచ్చు.

# ఒక చెంచా మునగాకు పొడితో ఇన్ని లాభాలా..

ఖరీదైన డైట్ లు, ప్రొటీన్ షేక్ లు, డ్రైఫ్రూట్స్ తీసుకోలేకపోయినా పరవాలేదు. మీ శరీరాన్ని పవర్ హౌస్ లా మార్చుకునేందుకు మీ ఆర్థిక స్థితి ఏమాత్రం అడ్డంకి కాదు. అలాంటి ఓ సూపర్ ఫుడ్ గురించే ఇప్పుడు తెలుసుకుందాం. ఒకే ఒక్క చెంచా మునగాకు పొడి మీ శరీరంలో అద్భుతాలు చేయగలదని మీకు తెలుసా?.. దీని ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే..మునగాకు పొడిని మొరింగా పౌడర్ అని కూడా పిలుస్తారు. మునగ చెట్టు ఆకు నుంచి ఆకులను సేకరించి ఎండబెట్టి పొడిగా మారుస్తారు. దీనిని వివిధ ఆహారాలు, ఔషధాలు, జుట్టు, చర్మ సంరక్షణ ప్రొడక్ట్స్ లోనూ ఉపయోగిస్తారు. దీనిని రోజూ మీ డైట్ లో చేర్చుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. విటమిన్లు ఎ, సి, బి-కాంప్లెక్స్, కాల్షియం, ఐరన్, పొటాషియం, జింక్, మెగ్నీషియం, రాగి, ఫోలిక్ ఆమ్లం, పిరిడాక్సిన్, నికోటినిక్ ఆమ్లం వంటి పోషకాలు అధిక మొత్తంలో ఉంటాయి.మీకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..రక్తపోటును, మధుమేహాన్ని కంట్రోల్ చేస్తుంది.బరువు తగ్గించడంలో సహాయపడుతుంది.ఎముకలను, దంతాలను బలంగా మార్చుతుంది.హార్మోన్ అసమతుల్యత ఉన్నవారిలో వీటిని బ్యాలన్స్ చేస్తుంది.రోగనిరోధక శక్తిని పెంచుకోవాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.
గుండె సంబంధిత అనారోగ్యాల నుంచి కాపాడుతుంది.జుట్టు రాలడం, ఉబ్బసం, కీళ్ల నొప్పులు వంటి సమస్యల నుంచి బయటపడేస్తుంది.మునగాకు కారంతో ఓ ముద్ద..మునగాకు పొడిని రోజూ ఆహారంలో తీసుకోవచ్చు. కొందరు దీనితో కారం పొడి తయారు చేస్తుంటారు. మొదటి ముద్దలో ఒక చెంచా కారం పొడి వేసుకుని తినడం వల్ల బాడీ తొందరగా వీటిలోని పోషకాలను గ్రహిస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఇది రామబాణంలో పనిచేస్తుంది.డీటాక్సిఫికేషన్ డ్రింక్ లా..మునగాకు పొడితో తయారు చేసే టీని మొరింగా టీగా మార్కెట్లో అమ్ముతుంటారు. బాడీని డీటాక్సిఫై చేసుకునేందుకు ఇది బాగా పనిచేస్తుంది. వేడి నీటిలో చెంచా పొడిని వేసుకుని టీలా తయారు చేసుకోవాలి. అవసరమైతే నిమ్మచెక్క పిండుకోవాలి. ఇధి టాక్సిన్స్ ను బయటకు తోస్తుంది. తినగానే పొట్ట ఉబ్బినట్టుగా ఉన్నా, లివర్ సమస్యలు ఉన్నా ఈ టీ మంచి రెమిడీ. దీనిని కాస్త చల్లార్చి తేనె కూడా కలుపుకుంటే ఇంకా రుచిగా ఉంటుంది.మునగాకు నూనెతో ఎన్నో లాభాలు..మీ చర్మ సమస్యలను చిటికెలో దూరం చేసే శక్తి మునగాకుకు ఉంది. దీనిని నూనెలా తయారు చేసుకుని చర్మానికి రాసుకోవచ్చు. ఇందులో ఉండే విటమిన్ ఎ, సి, ఇ వంటివి వయసును తగ్గించి మచ్చలు, ముడతలను కనపడకుండ చేస్తాయి. రోజూ కొనని చుక్కల మొరింగా నూనెను ముఖం, చేతులు, ఇతర భాగాలకు పట్టించుకోవాలి. ఇది చర్మంలోని ఇన్ ఫ్లమేషన్ ను కూడా తగ్గిస్తుంది.సప్లిమెంట్స్ రూపంలోనూ.. మునగాకు పొడిని నేరుగా తీసుకునేందుకు ఇష్టపడని వారు వీటిని ట్యాబ్లెట్స్ రూపంలో తీసుకోవచ్చు. ఇవి మీ ఎనర్జీ లెవెల్స్ ను చక్కగా మెయింటైన్ చేస్తుంది.



## పగటివేశ దారులకు ఆర్థిక సాయం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 24 : మండలంలోని వెల్ది గ్రామంలో అయిదు రోజుల పాటు వివిధ వేశధారణలతోప్రజలను అలరించిన పగటివేశ దారులకు మాలసంఘం ఆధ్వర్యంలో సోమవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాల సంఘం నాయకులు రాసమల్ల కొమురయ్య, సంకె సత్తయ్య, ఎడ్ల బాలనర్సు, గుడిపాటి రాజు కుమార్ , రాసమల్ల యాదగిరి. ఎల్లస్వామి, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ పాదయాత్ర భక్తులకు మెనూర్ గ్రామంలో పండ్ల పంపిణి



మద్నూర్ /మార్చ్ 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో హనుమాన్ పాదయాత్ర భక్తులకు గ్రామ యువకులు భక్తులకు పండ్లు, ఫలాలు, పాలు, మజ్జిగ అందించడం జరిగింది. సోమవారం రోజున మిషన్ కల్లాలి నుండి రమేష్ దేశాయి అధ్యక్షతన హనుమాన్ పాదయాత్ర భక్తులు వందల మంది మిషన్ కల్లాలి నుండి మీర్జాపూర్ ఆలయం వరకు భక్తులు ప్రతి సంవత్సరం కాలినడకన వెళ్లడం జరుగుతుంది. మెనూర్ గ్రామంలో దైవ భక్తితో పాదయాత్ర ద్వారా వెళ్తున్న పెద్దలు, మహిళలు, చిన్న పిల్లల్లకు మెనూర్, మద్నూర్ గ్రామాలలో పండ్లు, ఫలాలు అందించి భక్తుల యొక్క ఆశీర్వాదలు తీసుకోవడం జరుగుతుంది. ఫండ్లు, ఫలాలు, మంచి నీటి వ్యవస్థ కల్పించిన దాతలకు భక్తులు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రమేష్ దేశాయి, సురేష్ జూబ్రే, గంగారాం మారేపల్లివార్, అశోక్ పటేల్, కార్బరి మారొతి, మాధవ్ గురూజీ, గ్రామ యువకులు, పెద్ద వారు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-24(అక్షరం న్యూస్)

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ముస్తాబాద్ మండలంలోని చిప్పల పల్లి గ్రామంలో చోటుచేసు కుంది స్థానిక ఎస్సై గణేష్ తెలిపిన వివరాల ప్రకారం చిప్పల పల్లి గ్రామానికి చెందిన గాడిచర్ల పర్శరాములు (50) అనే వ్యక్తి తన వ్యవసాయ భూమి సాగు కోసం అప్పు చేసి మూడు బోర్లు వేయడం తో అప్పుల పాలయ్యడు. తన అన్నదమ్ముల పొత్తులో ఉన్న భూమి నుండి రెండు గుంట ల భూమి అమ్మడాని. ఇట్టి భూమి రిజిస్ట్రేషన్ కోసం మృతుని అన్న సంతకం పెట్టడం లేదని,అప్పులు, భూమి రిజిస్ట్రేషన్ కావడం లేదని జీవితం పై విరక్తి చెంది పెద్ద ఆ లయంలో ఉన్న గంట కు ఉరిసుకొని మృతి చెందడని తెలిపారు.మృతుని భార్య గాడిచర్ల పద్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు

## ఘనంగా భోజ్య నాయక్ వర్ధంతి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 24: తెలంగాణ మలి దశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానం చేసుకున్న మండలంలోని ఆశ్వరావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వీరారెడ్డి తండాకు చెందిన లూనావత్ భోజ్య నాయక్ 13వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి సేవాలాల్ సేన నాయకులు సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు బానోతు మహేం దర్, ధరావత్ శంకర్, విజయ్ కుమార్, రమేష్, సుమన్, మల్లేష్, సక్రు, బిక్షపతి నాయక్, భోజ్య నాయక్ తల్లిదండ్రులు మంక్తి. నామా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ధర్నాలను జయప్రదం చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 24: సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ముందు ఈ నెల 27న జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాపర్తి రాజు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలలో నెలకొన్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించామని తెలిపారు. ఆరు గ్యారెంటీ ప థకాల పేరుతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్, పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి పోరాటం ఒక్కటే మార్గమని, ఈ నెల 27న జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాల ముందు సిపిఎం నిర్వహించే ధర్నా కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, పొదల నాగరాజు, కడారి ఐలయ్య, పొదల లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ కేసులో ఓ ప్రైవేట్ ఆసుపత్రి డైరెక్టర్ అరెస్ట్

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 24/అక్షరం న్యూస్ :

మోసం, ఫోర్జరీ కేసులో ఆసుపత్రికి చెందిన డైరెక్టర్‌ను నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిరేవుల గ్రామంలోని ఆరోన్ హాస్పిటల్ బిల్డింగ్‌ను అక్రమంగా ఆక్రమించారని మహమ్మద్ గౌస్ ఉద్దీన్ కుమార్తె సనా ఫాతిమా పోలీసులను ఆశ్రయించింది. 2021లో అద్దె ఒప్పందం గడువు ముగిసినప్పటికీ, నిందితులు ఆసుపత్రి స్థలాన్ని ఖాళీ చేసేందుకు నిరాకరించారు. ఆమె తన అద్దెను మోసపూరితంగా పొడిగించేందుకు అద్దె దస్తావేజును ఫోర్జరీ చేసి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు సమర్పించినట్లు విచారణలో వెల్లడైనట్లు వివరించారు. సాక్ష్యాధారాల ఆధారంగా నార్సింగి పోలీసులు ఏలియమ్మ సెబాస్టియన్‌ను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే బిఆర్ఎస్ ధ్యేయం సీతారం ధూళిపాళ



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 24/అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే బిఆర్ఎస్ ధ్యేయం అని మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పార్టీ తరపున బీ.ఆర్.ఎస్ పార్టీ మార్నింగ్ వాక్ ను అంజలీ గార్డెన్ వీధులలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. అందులో భాగంగా ల్యాంకో హిల్స్ నుండి ఎగుడు దిగుడు రహదారులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రేడియేల్ రోడ్ అసంపూర్తిగా ఉన్న కారణంగా ప్రధాన రహదారిగా మారడంతో ట్రాఫిక్ సమస్య జాస్తిగా ఉండి ప్రమాదాలకు తావిస్తున్నదని, అందువలన కొన్ని చోట్ల స్పీడ్ బ్రేకర్ అవసరం ఎంతైనా ఉందని మొరపెట్టుకున్నారని తెలిపారు. ఈ రహదారి మధ్య మధ్యలో డ్రైనేజీ లైన్ పై దెబ్బతిని ఎప్పుడు కుంచించుకుపోతుందో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియకుండా ఉందని, భయభ్రాంతులలో స్థానిక ప్రజలు తెలియజేశారు. కొన్ని ఇండ్లకు ఇప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ లేదని వాపోయారని వివరించారు. త్రాగడానికి మంచినీరు సమయపాలన లేకుండా ఇష్టానుసారం అరగంట నుంచి 45 నిమిషాలు మాత్రమే రావడంతో నీటి ఎద్దడితో ఇబ్బందులపాలవుతున్నట్లు వివరించారు. సమీపంలో ఉన్న ఈఐపీఎల్ రెడీ మిక్స్ ప్లాంట్ వల్ల వాయు కాలుశ్యంతో దగ్గు దమ్ము భారీన పడి స్థానికులు నానా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకోవడం జరిగిందన్నారు. స్థానిక పిల్లలు, పెద్దలు వీధి కుక్కల భారీన పడి ఇబ్బంది పడుతున్నారనీ తమ దృష్టికి వచ్చిందన్నారు. తాము తెలుసుకున్న ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, అధికారులు సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె. ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, కిరణ్ యాలాల, ధర్మపురి సుమనళిని, బొడ్డు శ్రీధర్, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో మున్సిపల్ సిబ్బందికి శానిటేషన్ ఈకో సిస్టం పై అవగాహన






రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 24/అక్షరం న్యూస్ :

నేషనల్ సఫై కరంచారిస్ ఫైనాన్స్ %డ% డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నషనర్ యాక్షన్ ఫర్ మేకనైస్డ్ శానిటేషన్ ఇకో-సిస్టం కార్యక్రమాన్ని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమీషనర్ బి.శరత్ చంద్ర జన్ రోబోటిక్స్ వారితో కలిసి పిపిఈ కిట్స్ ఉపయోగం, ఆయుష్మాన్ భారత్ కార్డ్, ఈ కేవైసి గురించి పారిశుధ్య సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ జి. వెంకట్ రెడ్డి, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేఎంసీలో పారిశుద్ధ్య నిర్వహణకు పెద్దపీట

**కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 24/అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు పెద్దపీట వేస్తున్నామని కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు. సోమవారం కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ ఆదేశముల మేరకు వన్డే వన్ థీమ్ కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీర్ సాలీడ్వెస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్, కొత్వాల్ గూడ డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్, కంపోస్టు తయారీ ప్రక్రియను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో నుండి సేకరించిన రోజువారి చెత్తలో వచ్చిన పొడి చెత్తను రీ-సైకిల్ చేసి రీ-యూస్ చేయాలని, తడి చెత్తతో కంపోస్టు తయారీ చేసి మొక్కలకు సేంద్రియ ఎరువుగా ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు నరేందర్, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు సహకరించాలి

### ఎమ్మెల్యే ని కలిసి కోరిన మహాత్మ జ్యోతిరావు పూలే 2025 ఉత్సవాల కమిటి సభ్యులు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 24/అక్షరం న్యూస్ :

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయడం జరుగుతుందని మహాత్మ జ్యోతిరావు పూలే 2025 ఉత్సవాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కే కృష్ణమాచారి, మాజీ అధ్యక్షులు డి సత్యనారాయణ ముదిరాజ్లు అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఉత్సవాల కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవాలను జరుపుకునేందుకు నూతన కమిటీ పని చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కర్ణం యాదయ్య ముదిరాజ్, అడికె అర్జున్, భంగి శ్రీను, మల్లికార్జున్ గౌడ్, ప్రస్తుత ఉత్సవాల అధ్యక్షులు బండారి శంకర్, ఉపాధ్యక్షులు నారామోని రాధకృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముడుమాల శ్రీకాంత్, కోశాధికారి పుంజ్జాల శ్రీనివాస్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ బాబు రావు, కొండల్ ముదిరాజ్, యాదన్న, శ్రీనివాస్ గౌడ్, రాపోలు సత్తయ్య, భీక్షపతి, జగదీష్, బోయ రమేష్, వేముల రమేష్, వెంకటేష్, మల్లేష్ చారి, మజ్జిగ నరసింహ యాదవ్, చెరుకుల రవి, మమీళ్లా మహేష్, పుస్తకాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి, ఈబిసి, ఈ.డబ్ల్యూ.ఎస్ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

- **జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 24 (అక్షరంన్యూస్) ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి, ఈబిసి, ఈ.డబ్ల్యూ.ఎస్. నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి, ఈబిసి, ఈ.డబ్ల్యూ.ఎస్ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల సంబంధిత నిరుద్యోగ యువత https://tgobmmsnew.cgg.gov.in% వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ/ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం, రెండవ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్-30, ఐ డి ఓ సి కాంప్లెక్స్, వి వెంకటాయపాలెం కార్యాలయం నందు సంప్రదించాలని జి. జ్యోతి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మున్సిపల్ కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలి





## రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 24/అక్షరం న్యూస్ :

మున్సిపల్ కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలని లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తామని రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపు మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ఎదుట సోమవారం మున్సిపల్ సంఘం మండల కార్యదర్శి టి.ఆనంద్ అధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో మున్సిపల్ సంస్థలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పర్మనెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ అసెంబ్లీలో మున్సిపల్ కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పండుగ, జాతీయ, సిఎల్ సెలవులు అమలు చేయాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అదేవిధంగా 60 సంవత్సరాలు పైబడిన, అనారోగ్యం పాలైన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు సంవత్సరానికి ఒకసారి కిట్టు ఇస్తున్నారని, సంవత్సరానికి రెండు సార్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిక సంకెళ్లు తప్ప అని మండిపడ్డారు. పాలకులు ఎవరు వచ్చినా బడుగు, బలహీన వర్గాల సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం నాయకులు ఏ.రాజు, ఏ.సాయిలు, నరసింహ, శ్రీకాంత్, నరేష్, పెంటయ్య, అండాలు, కలమ్మ, శాంతమ్మ, మంగమ్మ, శివరాణి, లక్ష్మమ్మ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం ..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 24 (అక్షరంన్యూస్)

జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు జిల్లా పంచాయతి అధికారి ఆశలత, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ బాబు రత్నాకర్ చిన్నపిల్లల విభాగం, డాక్టర్ కిరణ్ డిప్యూటీ సూపరింటెండెంట్ , డాక్టర్ రామారావు ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఎన్ సిడి, డాక్టర్ వెంకటరమణ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ మలేరియా, ఏఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ రావు హాజరు అయ్యారు. క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు క్షయ వ్యాధి లక్షణాలు గురించి వివరించారు. 2 వారాలకు మించి దగ్గు ఉన్న, రాత్రి పూట చమటలు పట్టిన, ఆకలి మందగించటం వంటివి క్షయ వ్యాధి లక్షణాలనీ సూచించారు. పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రం వద్ద ఉచితంగా తేమాడ పరీక్ష చేయించుకోవాలి అన్నారు. టిబి నిర్ధారణ అనంతరం మీకు ఉచితంగా టిబి మందులు ఆశ కార్యకర్త ద్వారా నేరుగా మీ ఇంటికి పంపించటం జరుగుతుంది అని చెప్పారు మరియు చికిత్స విధానం గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా పోషకాహార నిమిత్తం ప్రతి నెల రు.1,000/- క్షయ రోగి యొక్క బ్యాంక్ అకౌంట్స్ లోకి జమ చెయ్యడం జరుగుతుంది అని చెప్పారు. ప్రతి ఒక్కరూ క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే 35 గ్రామ పంచయతిలను క్షయ రహిత గ్రామ పంచాయతీలుగా ప్రకటించడం జరిగింది. టీబీ నీక్షయ మిత్ర గా ముగ్గురు టీబీ వ్యాధి గ్రస్తులకు పోషకాహార సామగ్రిని డాక్టర్ సుబ్బారావు వారికి పోషణ నిమిత్తం ఒక నెలకు సరిపడ సరుకులను వారికి అందించారు.




జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ క్షయ వ్యాధి నీ అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని టిబి వ్యాధి లక్షణాలు చికిత్స విధానం గురించి వివరించారు. జిల్లా పంచాయతి అధికారి ఆశలత మాట్లాడుతూ క్షయ వ్యాధి నీ అరికట్టడంలో వారు కూడా తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామని ప్రతి నెల టిబి వ్యాధి పైన సమీక్ష కూడా చేస్తామని తెలిపారు. అనంతరం నర్సింగ్ కళాశాల విద్యార్థులుటిబి వ్యాధి గురించి మాట్లాడారు . జిల్లా క్షయ నివారణ అధికారి టిబి వ్యాధి గురించి మరియు జబ్బు బారిన పడ్డాక తీసుకోవాల్సిన జాగ్రతల గురించి చక్కగా మాట్లాడిన సంజనా సతుపల్లీ ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విధ్యర్థినికి మొదటి బహుమతిగా 1,000/- పారితోషికం అందించారు. ఏంజెల్, మమత నర్సింగ్ కాలేజీ ఖమ్మం విద్యార్థినికి రెండవ బహుమతిగా 500/- అందిచారు, మరియు టిబి వ్యాధి గురించి

చక్కని పోస్టర్ తాయారు చేసిన మమత మెడికల్ కాలేజీ విద్యార్థినికి ప్రశంసా పత్రాన్ని అందించారు, టీబీ చాంపియన్ అనగా టిబి వ్యాధి నుండి పూర్తిగా చికిత్స అయిపోయిన వ్యక్తి తనకు టీబీ వచ్చాక ఎలాంటి సమస్యలు వచ్చాయో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారో మందులు వేసుకున్నప్పుడు ఎలా ఉండాలో వివరించారు. అనంతరం టీబీ వ్యాధి నిర్మూలనకు కృషి చేసిన సిబ్బందికి ఆశ లకు, ఏఎన్ఎం లకు, హెల్త్ సూపర్వైజర్ లకు, అవార్డ్ లను అందించారు. ఈ కార్యక్రమంలో మమత కళాశాల నర్సింగ్ విద్యార్థులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, అభ్యుదయ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, పులిపాటి నర్సింగ్ విద్యార్థులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, సతుపల్లీ విద్యార్థులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





# 26న మహిళలకు జాబ్ మేళా నిర్వహణ.. జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి

**డిగ్రీ అర్హత గల మహిళలు మాత్రమే జాబ్ మేళాకు హాజరు కావాలి..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 24( అక్షరంన్యూస్)

జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు ప్రైవేట్ గారంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 26న బుధవారం ఉదయం 10.00 గంటలకు తనికెళ్ల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల (కేరాఫ్ లక్ష్య ఇంజనీరింగ్ కళాశాల, ఖమ్మం) నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, విజయవాడ లో పని చేసే విధంగా ఫాక్స్ కాన్, సెన్సా కోర్, ఆల్ఫా, భారత్ బయో టెక్, శిందర్, లైఫ్ సర్కిల్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎలాన్సర్ ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, జస్ట్ ఇన్ ఫౌండేషన్, సీతారం స్పిన్నర్స్ ప్రైవేటు లిమిటెడ్, జి ఎం.ఆర్. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, ఎంపవర్మెంట్ సర్వీసెస్, క్రీం స్టోన్ కంపెనీలలో పని చేయుటకు 18-30 సంవత్సరాల వయస్సు గల డిగ్రీ పాసైన మహిళలు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల నుండి 18 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం దాదాపు 1370 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో మహిళలు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హెల్త్ క్లినిక్ రూమ్ లో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.....

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**కలెక్టరేట్ లోని హెల్త్ క్లినిక్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన క్లినిక్ రూమ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 24 (అక్షరంన్యూస్)

ఉద్యోగులు, కలెక్టరేట్ కు వచ్చే పౌరుల కోసం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ఉద్యోగులు, కలెక్టరేట్ కు వచ్చే పౌరుల కోసం ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ రూమ్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి హెల్త్ క్లినిక్ రూమ్ ను కాంతివంతంగా, అనువుగా ఉండే విధంగా చూడాలని అన్నారు. క్లినిక్ రూమ్ నందు ఒక మహిళా డాక్టర్ విధులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. క్లినిక్ రూమ్ లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, క్లినిక్ రూమ్ లో అవసరమైన సెల్ఫ్ లు, కుర్చీలు, ఇతర సామాగ్రి కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధరలపై నియంత్రణ ఏదీ !

మార్చి 24 (అక్షరంన్యూస్)

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. చౌకబియ్యం మాత్రం 45 ఏళ్ల తరవాత కూడా రూపాయికే లభిస్తున్నాయి. అందుకే తెల్ల రేషన్ కార్డుల కోసం జనం ఎగబడుతున్నారు. తమకు కార్డు రాలేదంటే తమకు రాలేదని దరఖాస్తులు చేస్తున్నారు. దీనికితోడు సన్నబియ్యం ఉగాది నుంచి సరఫరా చేస్తామని ప్రకటించారు. ఇంకేముందు అమ్ముకునే వారికి మరింత ఆదాయం దక్కగలదు. ఇప్పటికే రేషన్ బియ్యం మాఫియా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నా ...ఎక్కడా దాడులు జరడం లేదు. ఇకపోతే నిత్యావసర ధరల్లో క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 50 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదన్న జ్ఞానాన్ని పొందడం లేదు. వారిచ్చే డబ్బులకు లొంగడంతో పాలన కూడా తమ ఇష్టానుసారంగా చేసుకుంటున్నారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించడం లేదు. చట్టసభల్లో అవి చర్చకు రావడం లేదు. అన్ని పార్టీలు వ్యూహాత్మకంగా తమ ఎజెండా అంశాలపైనే చర్చిస్తున్నాయి. పార్లమెంట్ కావచ్చు, రాష్ట్రాల అసెంబ్లీలు కావచ్చు జరుగుతున్న తంతు ఇదే. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు తమ దగ్గరికి వ్చేనేతలను అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. అచ్ఛేదిన్ మాటలకే పరిమతం అయ్యింది. ధరలు తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగుతున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా

నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి.

# కుర్రాళ్ల మతిపోగుడుతున్న బాంధవి శ్రీధర్



బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడు దలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్‌ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్య", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కని పించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# మీడియాపై దియా చక్రవర్తి ఆగ్రహం

**రియాకు మీడియా క్షమాపణలు చెప్పాలని డిమాండ్**



బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిం చిన విషయం తెలిసిందే. ఈ కేసులో బాలీవుడ్ నటి రియా చక్రవర్తి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నారు. సుశాంత్ మరణం వెనుక రియా, ఆమె కుటుంబ సభ్యుల పాత్ర ఉందని మీడియాలో సైతం వరుస కథనాలు వచ్చాయి. అయితే, తాజాగా ఈ కేసులో రియా ప్రమేయం లేదని సీబీఐ తేల్చింది. ఈ మేరకు రియా చక్రవర్తి, ఆమె కుటుంబానికి క్లీన్ చిట్ ఇచ్చింది. తీర్పు అనంతరం రియా చక్రవర్తికి సోషల్ మీడియాలో మద్దతు లభిస్తోంది. పలువురు నెటిజన్లు, ప్రముఖులు రియాకు క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నటి దియా మీర్జా సైతం మీడియాపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సుశాంత్ సింగ్ అనుమానాస్పద మరణంపై అప్పట్లో రియా చక్రవర్తిని దోషిగా చూసే ప్రయత్నం జరిగిందన్నారు. రియా, ఆమె కుటుంబ సభ్యుల పాత్ర ఉందనే కోణంలో మీడియా సైతం వరుస కథనాలు ప్రచురించిందని మండిపడ్డారు. ఆ ప్రచారంతో రియా కుటుంబం అవమానాల పాలైందన్నారు. అయితే, రాజ్‌పుత్ మరణం వెను కెలాంటి కుట్ర లేదని సీబీఐ తేల్చిందని గుర్తు చేశారు. అప్పట్లో ఆమెను నిందితురాలిగా చూపించే ప్రయత్నం చేసినందుకు రియా, ఆమె కుటుంబానికి మీడియా క్షమాపణలు చెప్పాలని దియా మీర్జా డిమాండ్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. మీడియా కథనాలే కాక, కొన్ని రాజకీయ ప్రయోజనాలు కూడా రియాను బలికొన్నాయని విమర్శించారు. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఊహించని విధంగా ముంబైలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. 14 జూన్ 2020న బాంద్రాలోని తన ఇంట్లో చనిపోయాడు. అయితే మొదట్లో ఈ కేసు ఆత్మహత్యగా భావించి, ఆ తరువాత వచ్చిన ఆరోపణలతో దీనిపై ప్రభుత్వం కూడా సీబీఐతో దర్యాప్తు చేయించింది. ముంబైలోని తన నివాసంలో మృతి చెందిన కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కోర్టుకు క్లోజర్ నివేదిక సమర్పించడంతో వారు ఫైనల్‌గా దీనిని ఆత్మహత్య అని తేల్చారు. ఆత్మహత్యకు ప్రేరేపించడం, దొంగ తనం వంటి ఆరోపణలపై ఈ కేసు దర్యాప్తు సాగించారు. కేంద్ర ప్రభు త్వం సీబీఐ దర్యాప్తుకి ఆమోదం తెలపడంతో సుప్రీంకోర్టు కూడా ఈ కేసును సిబిఐతోదర్యాప్తుచేయాలని 19ఆగస్టు 2020న ఆదేశించింది.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి





- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 24 (అక్షరంన్యూస్)

ప్రజా సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామానికి చెందిన వేల్పుల వెంకట రామారావు తాను ఓం శ్రీ సాయి బాలాజీ సెక్యూరిటీ సంస్థ నందు ఫీల్డ్ ఆఫీసర్ గా పని చేస్తున్నానని, డిసెంబర్, జనవరి సంబంధించిన జీతం రాలేదని,

తన జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగానికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం టేకులపల్లి కేసిఆర్ టవర్స్ కు చెందిన కే. లక్ష్మణ్ తన బాబు సెంచరీస్కూల్ లో 4వ తరగతి చదువుతున్నారని, స్కూల్ యాజమాన్యం తన బాబుని చిన్నచూపు చూస్తుందని, ఫీజు కట్టలేదని వేధిస్తుందని, సెంచరీ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నేలకొండపల్లి మండలానికి చెందిన రిపోర్టర్లు బైరం ప్రసాదరావు, హనుమంతరావు, శివ రాజు సతీష్ సింగారెడ్డి పాలెం రెవిన్యూ పరిధి సర్వే నెంబర్ 159 లో పది మంది విలేకరులకు ప్లాట్లు పంపిణీ చేశారని, జాతీయ రహదారిలో 7 ప్లాట్లు పోగా, 3 మిగిలాయని, వాటిలో తహసిల్దార్ ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టారని, వీటిని పరిశీలించి భూమి తమకు తిరిగి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ నేలకొండపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# లుక్స్‌పై కాకుండా.. పనితనంపై దృష్టిపెట్టండి..

**మిల్కీబ్యూటీ కామెంట్‌పై తమన్నా రియాక్షన్**

తమన్నా తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. ఈ అమ్మడు విజయ్ వర్మతో డేటింగ్ చేస్తోంది. అయితే గతంలో తమన్నా తనను మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్ తో పిలవొద్దు అని చెప్పింది. తనకు మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్ ఇవ్వొద్దు అని తెలిపింది. తాజాగా మరోసారి మిల్కీ బ్యూటీ ట్యాగ్ గురించి ప్రస్తావించింది. తమన్నా భాటియాను "మిల్కీ బ్యూటీ" అని పిలవడం గురించి ఆమె ఇటీవల ఒక



ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఓదెల 2' సినిమా ప్రమోషన్ సందర్భంగా తమన్నాను ఓ రిపోర్టర్ ఇలా అడిగారు: "ఒక మిల్కీ బ్యూటీలో శివశక్తి ని చూడాలని ఎలా అనిపించింది.?" దీనికి తమన్నా స్పందిస్తూ, తనను "మిల్కీ బ్యూటీ" అని పిలవడం తనకు సమస్య కాదని, అయితే తన పాత్రల ద్వారా తన సామర్థ్యాన్ని చూపించడంపైనే ఎక్కువ దృష్టి పెడతానని చెప్పింది. ఆమె మాటల్లో, "నన్ను మిల్కీ బ్యూటీ అని పిలవడం గురించి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ నేను ఈ సినిమాలో శివశక్తి పాత్రను పోషిస్తున్నాను, ఇది ఒక ఆధ్యాత్మిక శక్తితో కూడిన పాత్ర. నా పాత్రల ద్వారా నా నటనా సామర్థ్యాన్ని, వైవిధ్యాన్ని చూపించడమే నా లక్ష్యం." అని తెలిపింది. ఆమె తన లుక్స్‌పై కాకుండా తన పనితనంపై దృష్టి పెట్టాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేసింది తమన్నా.



# ఆమె అందానికి హద్దులు లేవు

అందాల ముద్దుగుమ్మ బాలీవుడ్ నటి దిశా పటానీ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. లోఫర్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ చిన్నది.ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు అంతగా అవకాశాలు రాలేదు. కానీ బాలీవుడ్‌లో మాత్రం ఈ బ్యూటీ వరస సినమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. గ్లామర్ పాత్రలతో కుర్రకారును మాయ చేస్తుంది. అయితే తాజాగా ఈ అమ్మడు తన ఇన్ స్టాలో పలు ఫోటోలు పోస్టు చేసింది. అందులో ఐపీఎల్ ఓపెనింగ్ అంటూ షేర్ చేసిన ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దిశా తాజాగా ఐపీఎల్ 2025 ఓపెనింగ్ సెరోమణిలో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. క్రిస్టల్స్‌తో తయారు చేయించిన డ్రెస్‌లో తన అందాలను ఆరబోతస్తూ, డ్యాన్స్ పుర్ఫామెన్స్‌తో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతుండటంతో, దిశా పటాని అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్ముడు అభిమానులు.

## షాప్ ఓపెనింగ్‌కు వచ్చిన బాలీవుడ్ నటిపై లైంగిక దాడి

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

షాప్ ఓపెనింగ్‌కు వచ్చిన బాలీవుడ్ నటిపై లైంగిక దాడి ఘటన కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌కి చెందిన మహిళ బాలీవుడ్ నటిని తమ షాప్ ఓపెనింగ్‌కి ఆహ్వానించిందట. ఓపెనింగ్ కోసం వచ్చిన ఆమెకి తగు పారితోషికం, ఛార్జీలు అన్నీ కూడా చెల్లిస్తామని హామీ ఇచ్చిందట. అయితే ముంబయిలో ఉంటున్న సదరు బాలీవుడ్ నటి హైదరాబాద్‌కి రాగా, ఆమెకు మాసబ్‌ట్యాంక్ శ్యామ్ నగర్‌కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో బస ఏర్పాటు చేశారు. ఆ రోజు రాత్రి ఆమె కంగుతినే ఘటన ఎదురైంది. ఆమె బస చేసిన అపార్ట్‌మెంట్‌లో ఉన్న ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఆమె రూమ్‌లోకి చొరబడి అత్యాచారం చేసేందుకు ప్రయత్నించారట. అయితే ఆ నటి ప్రతిఘటించడంతో పాటు వెంటనే డయల్ 100కి కాల్ చేసింది. దాంతో నటిని వారు గదిలో బంధించి దాదాపు రూ.50వేల నగదుతో అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు డయల్ 100కు ఫోన్ చేయడంతో ఘటన స్థలానికి చేరుకున్న మాసబ్ ట్యాంక్‌లు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ధోనీని స్లెడ్జ్ చేసిన దీపక్ చాహర్..

**తన దైన శైలిలో రిప్లై ఇచ్చిన ధోనీ**

ఐపీఎల్ 2025లో ఆదివారం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజ బ్యాటర్ ఎంఎస్ ధోనీని ముంబై ఇండియన్స్ పేసర్ దీపక్ చాహర్ స్లెడ్జ్ చేయాలని చూశాడు. అతను బ్యాటింగ్‌కు వచ్చిన సమయంలో సిల్లీ మిడాఫ్ లో నిలబడి, చప్పట్లు చరుస్తూ దీపక్ అత్యుత్సాహం ప్రదర్శించాడు. అదే విధంగా ఏదో మాట్లాడుతూ.. చిన్నగా స్లెడ్జింగ్ చేసినట్లు అనిపించింది. దీంతో చెన్నై స్టేడియం మొత్తం హోరెత్తిపోయింది. అయితే అప్పటికే చెన్నై విజయం ఖాయం అయిపోవడంతో తను సరదాగానే ఇలా చేస్తున్నట్లు అందరికీ అర్థం అయింది. ఇక ఈ మ్యాచ్ లో ధోనీ రెండు బంతులాడి పరుగలేమీ చేయలేదు. మరో ఓపెనర్ రచిన్ రవీంద్ర సిక్సర్‌తో మ్యాచ్ ను ముగించాడు. మ్యాచ్ ముగిశాక ప్లేయర్లు కరచాలనం చేసేటప్పుడు అత్యుత్సాహం ప్రదర్శించిన చాహర్‌కు తన దైన శైలిలో రిప్లై ఇచ్చాడు. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. అభిమానులు తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ప్లేయర్లు కరాచలనం చేసేటప్పుడు తన దగ్గరికి వచ్చిన చాహర్ ను చూసి నవ్వుతూ, తన బ్యాట్ తో వెనకాల ధోనీ ఒక్కటిచ్చాడు. ఈ సీన్ అక్కడున్న వారిని పులకరింప చేసింది. నిజానికి ధోనీ, చాహర్ మధ్య గురు శిష్యుల అనుబంధం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. అనామకంగా ఉన్న చాహర్ ను సీఎస్కేలోకి తీసుకుని, తనని మేటి పేసర్ గా మలిచాడు ధోనీ. అతని శిక్షణలో రాటు దేలిన చాహర్.. ఏకంగా టీమిండియాలోకి అరంగేట్రం చేశాడు. ఇప్పుడు ముంబైకి ప్రధాన పేసర్లలో ఒకడిగా మారాడు. ఐపీఎల్లో ముంబో మరో చెత్త రికార్డును మూటగట్టుకుంది. సీజన్ తొలి మ్యాచ్ ను వరుసగా 13వ సారి ఓడిపోయిన జట్టుగా నిలిచింది. ఎప్పుడో 2012లో సీజన్ తొలి మ్యాచ్ ను గెలిచిన ముంబై, ఆ తర్వాత ఆడిన ప్రతి తొలి మ్యాచ్ ఓడిపోతూ వస్తోంది. ఈ మ్యాచ్ లో కెప్టెన్ మారిన ముంబై రాత మారలేదు.

## ఖలీల్‌పై టాంపరింగ్ ఆరోపణలు?

**సోషల్ మీడియాలో వీడియో హల్చల్**

2025 ఐపీఎల్?లో బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు కలకలం సృష్టిస్తున్నాయి. చెపాక్ వేదికగా ఆదివారం ముంబయితో జరిగిన మ్యాచ్?లో చెన్నై బౌలర్ ఖలీల్ అహ్మద్ బాల్ ట్యాంపరింగ్?కు పాల్పడ్డాడంటూ క్రికెట్ ఫ్యాన్స్ ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో ఖలీల్ అహ్మద్ తన జేబులో నుంచి ఏదో తీసి చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు ఇచ్చినట్లు కనిపిస్తోంది. దీంతో రుతురాజ్- ఖలీల్ బాల్ ట్యాంపరింగ్?కు పాల్పడ్డారని క్రికెట్ ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. ఈ బాల్ ట్యాంపరింగ్ అంశం సోషల్ మీడియాను కుదిపేస్తోంది. చెన్నై సూపర్ కింగ్స్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిందని, అందుకే ఆ జట్టును బ్యాన్ చేయాలంటూ కొందరు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఫిక్సర్లను ఐపీఎల్ నుంచి శాశ్వతంగా నిషేధించాలని పోస్టులు పెడుతున్నారు. ఈ వీడియో పెద్ద చర్చకు దారి తీసింది. అసలు వాళ్లిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఏంటా? అని చర్చించుకుంటున్నారు. అయితే ఖలీల్ తన జేబులోంచి చిన్న అట్ట ముక్కలాంటిది రుతురాజ్?కు ఇచ్చి ఉంటాడని ఆరోపిస్తున్నారు. అలా అట్టముక్కతో బంతిపై రుద్దితే స్వింగ్ చేసే బౌలర్లకు ఆ బంతి బాగా సహకరిస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా ఈ వీడియో మాత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్?గా మారింది. దీంతో ఈ బాల్ ట్యాంపరింగ్ అంశంపై బీసీసీఐ దర్యాప్తు చేయాలని కోరుతున్నారు.

## మ్యాచ్ మధ్యలో తమిమ్ ఇక్బాల్‌కు గుండెపోటు

**హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు**




బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఢాకా ప్రీమియర్ డివిజన్ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో అతడు రెండుసార్లు గుండెపోటుకు గుర య్యాడు. దీంతో తమిమ్?ను హుటా హుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తమీమ్ పరిస్థితి సీరియస్?గానే ఉందట. అతడికి వెంటిలేటర్‌పై ట్రీట్?మెంట్? అందిస్తున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చీఫ్ ఫిజీషియన్ దేబాశీష్ చౌధురి వెల్లడించారు. ఢాకా ప్రీమియర్ లీగ్‌లో భాగంగా సోమవారం మహమ్మదన్ స్పోర్టింగ్ క్లబ్-షినెపుకర్ క్రికెట్ క్లబ్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. ఈ లీగ్?లో తమిమ్ మహమ్మగన్ క్లబ్?కు కెప్టెన్?గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో తమీమ్ టాస్ కోసం మైదానంలోకి వచ్చాడు. మరికాసేపట్లో మ్యాచ్ ప్రారంభం అవుతుందనగా, అతడికి సడెన్?గా ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి పరీక్షించగా స్వల్ప గుండెపోటుగా గుర్తించారు.

# ఇషాన్ కిషన్‌కు గాయం

**రాబోయే మ్యాచ్‌లలో ఆడతాడా?**

ఆదివారం జరిగిన మొదటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి విజయాన్ని అందుకుంది. రాజస్థాన్ రాయల్స్ బౌలర్ల తుక్కు రేగొట్టింది. అయితే ఈ మ్యాచ్‌కు సంబందించిన ఓ వీడియో మాత్రం ఎస్‌ఆర్‌హెచ్ ఫ్యాన్స్‌ను కంగారు పెట్టిస్తోంది. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసి కదంతొక్కిన ఇషాన్ కిషన్ గాయపడి కిందపడి గిలగిల కొట్టుకుంటున్న వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ గాయంతో ఏమైనా చేస్తుందా అని టెన్షన్ పడుతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయంలో ఇషాన్ కిషన్‌దే కీలక పాత్ర. ఇషాన్ కిషన్ 47 బంతుల్లో నాటౌట్‌గా 106 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 6 సిక్సర్లు బాదాడు. అయితే ఇదే మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ ఇషాన్ కిషన్ బౌండరీ వద్ద గాయపడ్డారు. రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్‌లోని 18వ ఓవర్‌లో జరిగిందీ ఘటన. ఇషాన్ కిషన్ బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న టైంలో గాయపడ్డారు. బంతిని ఆపేందుకు యత్నించాడు. బంతి మాత్రం బౌండరీ దాటేసింది. కానీ ఇషాన్ కిషన్ నొప్పితో బాధపడుతున్నట్లు కనిపించాడు. గాయపడిన తర్వాత, మళ్ళీ ఫీల్డింగ్ కోసం మైదానంలోకి తిరిగి రాలేదు. బౌండరీ ఆపేందుకు ట్రై చేసి గాయపడిన ఇషాన్ కిషన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బౌండరి ఆపలేకపోయినా మోకాలికి గాయమైన సంగతి అందులో స్పష్టంగా కనిపిస్తోంది. బాధతో కుంటుతూ నడిచే వీడియోను షేర్ చేస్తూ ఏమైందని ఫ్యాన్స్ ఆరా తీస్తున్నారు. ఇషాన్ కిషన్ గాయం తీవ్రం కాకూడదని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు యాజమాన్యం, అభిమానులు ఆశిస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ రాజస్థాన్ రాయల్స్‌ను 44 పరుగుల తేడాతో ఓడించింది.



మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఇషాన్ కిషన్ 47 బంతుల్లో 106 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ట్రావిస్ హెడ్ 31 బంతుల్లో 67 పరుగులు చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇచ్చిన 286 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్లకు 242 పరుగులే చేయగలిగింది. రాజస్థాన్ రాయల్స్ తరపున ధ్రువ్ జురెల్ 35 బంతుల్లో 70 పరుగులు చేశాడు. సంజు సామ్సన్ 37 బంతుల్లో 66 పరుగులు చేశాడు. హెట్‌మైర్ 23 బంతుల్లో 42 పరుగులు చేశాడు. శనివారం ప్రారంభమైన ఐపీఎల్‌లో మొత్తం ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు జరిగాయి. అందులో చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) ముంబై ఇండియన్స్ (%వీ×%)ను ఓడించింది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని ముంబై ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (%ూ=ఎ%) రాజస్థాన్ రాయల్స్ (%==%) ను 44 పరుగుల తేడాతో ఓడించింది. తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను ఆర్సీబీ ఓడించింది. ఆదివారం జరిగిన రెండు మ్యాచ్‌ల తర్వాత పాయింట్ల పట్టికలో పాట్ కమ్మిన్స్ నాయకత్వంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ 2 పాయింట్లు, 2.200 నికర రన్ రేట్‌తో టాప్‌లో ఉంది. తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 2 పాయింట్లు, 2.137 నికర రన్ రేట్‌తో రెండో స్థానంలో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ రెండు పాయింట్స్, నెట్ రన్ రేట్ 0.493తో మూడో స్థానంలో ఉంది. టాప్-3 జట్ల పాయింట్లు సమానంగా ఉన్నప్పటికీ నెట్ రన్ రేట్ ఆధారంగా స్థానాలు ఉన్నాయి.

# తొలి 3 మ్యాచ్‌లలో దక్షిణాది జట్ల విజయం

ఐపీఎల్ 2025 సీజన్ 18 అట్టహాసంగా ప్రారంభమైంది. క్రికెట్ అభిమానుల్ని ఉర్రూతలూగించే ఐపీఎల్ సీజన్ 18లో ఇప్పటికి మూడు మ్యాచ్‌లు ముగిశాయి. మూడింట్లోనూ వరుసగా మూడు దక్షిణాది ఫ్రాంచైజీలు విజయం సాధించాయి. ఎస్‌ఆర్‌హెచ్ మరోసారి భారీ స్కోర్ సాధిస్తే..మెరుపు స్టంపింగ్తో వయస్సుపై వస్తున్న విమర్శలకు చెక్ పెట్టాడు ఎంఎస్ ధోని. ఐపీఎల్ 2025 సీజన్ 18 ప్రారంభ మ్యాచ్ కోల్‌కతాలో జరిగినా తరువాత రెండు మ్యాచ్‌లు దక్షిణాది వేదికగా జరిగాయి. మొత్తం మూడు మ్యాచ్‌లలో వరుసగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు విజయం సాధించాయి. మార్చ్ 22వ తేదీన కోల్‌కతా ఈడెన్ గార్డెన్ వేదికగా తొలి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 175 పరుగుల లక్ష్యాన్ని విధించగా విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ పవర్ ప్లేలోనే 80 పరుగులు చేసేశారు. 7 వికెట్ల తేడాతో కేకేఆర్‌పై బెంగళూరు జట్టు విజయం సాధించింది. ఇక మార్చ్ 23 మధ్యాహ్నం 3.30 గంటలకు హైదరాబాద్ వేదికగా జరిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ క్రికెట్ ప్రేమికులకు పండుగలా మారింది. ఎస్‌ఆర్‌హెచ్ మరోసారి విధ్వంసకర బ్యాటింగ్ అంటే ఎలా ఉంటుందో చూపించింది. 286 పరుగులతో మరోసారి భారీ స్కోర్ సాధించింది. ఇషాన్ కిషన్, హెన్రిన్ క్లాసెన్, ట్రావిస్ హెడ్ , నితీష్ కుమార్ రెడ్డిలు విరుచుకుపడ్డారు. 44 పరుగులతో ఆర్‌ఆర్‌పై విజయం సాధించింది.ఇక మార్చ్ 23 సాయంత్రం 7.30 గంటలకు చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ జట్టుపై చెన్నై సూపర్ కింగ్స్ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 156 పరుగుల స్వల్ప లక్ష్యాన్నే ఉంచగలిగింది. సీఎస్కే మరో ఐదు బంతులు మిగిలుండగా 6 వికెట్లు కోల్పోయి తొలి విజయం నమోదు చేసింది. మొత్తానికి మొదటి మూడు మ్యాచ్‌లలో దక్షిణాది జట్లు విజయం సాధించాయి.

# సన్‌రైజర్స్ రికార్డులు చూస్తే వణుకు పుట్టాల్సిందే

ఊహించినట్లుగానే సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి తన బ్యాటింగ్ పవర్ చూపించింది. ఐపీఎల్ 2025లో ఉప్పల్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పరుగుల సునామీ సృష్టించింది. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లను ఉతికిఆరేశారు హైదరాబాద్ బ్యాటర్లు. అంతేకాదు ఐపీఎల్ చరిత్రలోనే రెండవ అత్యధిక స్కోరు సాధించి రికార్డుల్లోకి ఎక్కారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న హైదరాబాద్ జట్టుకు మంచి ఆరంభం లభించింది. మొదటి 6 ఓవర్లలో 94 పరుగులు రాబట్టింది. ఇది ఐపీఎల్ చరిత్రలో పవర్‌ప్లేలో నమోదైన మూడవ అత్యధిక స్కోరు. ఈ లిస్టులో మొదటి రెండు రికార్డులు కూడా హైదరాబాద్ పేరిట ఉన్నాయి. హైదరాబాద్ ప్లేయర్ ఇషాన్ కిషన్.. ఆ ఫ్రాంచైజీ తరపున తొలి మ్యాచ్ ఆడగా.. మొదటి మ్యాచ్‌లోనే 45 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఇది ఐపీఎల్ 2025లో తొలి సెంచరీ కాగా.. కిషన్ ఐపీఎల్ కెరీర్‌లోనూ మొదటి సెంచరీ కావడం విశేషం. మరోవైపు టీ20లలో ఇప్పటిదాకా నాలుగు 250o స్కోర్లు చేసి రికార్డు సృష్టించింది సన్‌రైజర్స్. అలాగే ఈ ఒక్క మ్యాచ్‌లోనే ఏకంగా 528 పరుగులు వచ్చాయి. హైదరాబాద్ 286 రన్స్ చేయగా.. చేదనలో రాజస్థాన్ 242 పరుగులు చేసింది. దీంతో ఇది ఐపీఎల్ చరిత్రలోనే రెండో అత్యధిక స్కోర్ కావడం గమనార్హం. ఇరు జట్ల ఆటగాళ్లు 30 సిక్సర్లు, 51 ఫోర్లు బాదారు. అటు రాజస్తాన్ రాయల్స్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ ఈ మ్యాచ్‌లో 76 పరుగులు సమర్పించుకుని.. చెత్త గణాంకాలను నమోదు చేశాడు.



# తమ్ముడిపైనే సోదరి సెటైర్లు!

ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ దీపక్ చాహర్‌పై అతని సోదరి మాలతి చాహర్ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. తన సోదరుడు చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కట్టప్పలా వెన్ను పోటు పొడిచాడని సోషల్ మీడియా వేదికగా పేర్కొంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో దీపక్ చాహర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. అటు బ్యాట్‌తో.. ఇటు బంతితో సత్తా చాటాడు. ముఖ్యంగా 9వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి 15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 28 పరుగులతో అజేయంగా నిలిచి ముంబై ఇండియన్స్‌కు 155 పరుగుల పోరాడే లక్ష్యాన్ని అందించాడు. అనంతరం బౌలింగ్‌లో ఓ వికెట్ తీసాడు. అయితే గత సీజన్ వరకు దీపక్ చాహర్ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో అతన్ని ముంబై ఇండియన్స్ రూ. 9.25 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. వేలంలో దీపక్ చాహర్ కోసం పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో ముంబై ఇండియన్స్ తీవ్రంగా పోటీ పడింది. దీపక్ చాహర్ కోసం సీఎస్కే కూడా గట్టిగా ప్రయత్నించింది. కానీ ముంబై భారీ ధర పెట్టడంతో వెనకడుగు వేసింది. తొలి మ్యాచ్‌లోనే దీపక్ చాహర్ ఆ డబ్బులకు న్యాయం చేశాడు. దీపక్ చాహర్ ప్రదర్శనను ఉద్దేశించి మాలతి చాహర్.. ఇన్‌స్టా వేదికగా బాహుబలి సీన్‌లోని కట్టప్ప వెన్ను పోటు పొడిచే సన్నివేశాన్ని షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. చాహర్ వెన్ను పోటు పొడిచాడనే ఉద్దేశంతో ధోనీ కూడా మ్యాచ్ అనంతరం అతన్ని బ్యాట్‌తో బాదాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 155 పరుగులే చేసింది. సూర్యకుమార్ యాదవ్(26 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 29), తిలక్ వర్మ(25 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31)టాప్ స్కోరర్లుగా నిలిచారు. చివర్లో దీపక్ చాహర్(15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 28 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. అనంతరం సీఎస్కే 19.1 ఓవర్లలో 6 వికెట్లకు 158 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609